విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 12 మార్చి 2025 8 పేజీలు

ఎస్ఆర్ఆర్ ఆక్రమణ స్థలం స్వాధీనం చేసుకోవాలి

- ఈ వ్యవహారంపై ప్రభుత్వ జోక్యం అనివార్యం
- త్వరలో సీఎం చంద్రబాబును కలుస్తాం
- ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ పూర్వ విద్యార్థుల సంఘం నేతలు విజ్ఞప్తి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): నగరం నడిబొడ్డున ఉన్న కోట్లాది రూపాయిలు విలువ గల ఎస్ఆర్ఆర్అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 7.25 ఎకరాల ఆక్రమణలో ఉన్న స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యం చేసుకోని వెంటనే ఆదేశాలు జారీ చేయాలని కళాశాల యాజమాన్యం, పూర్వ విద్యార్థుల సంఘం సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. మంగళవారం కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో బిఆర్టిఎస్ కళాశాల స్థలం వద్ద జరిగిన నిరసన కార్యక్రమం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు దోనేపూడి శంకర్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఆక్రమణలో ఉన్న ఎస్ ఆర్ ఆర్ కళాశాల 7 ఎకరాల 25 సెంట్లు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రికి, అధికారులకు కలెక్టర్, విఎంసి కమిషనర్ లకు విజ్ఞాపన పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా కళాశాల స్థలము పెదర్ల నరసింహారావు వారి వారసుల ఆధీనంలోనే రూ.700 కోట్లు విలువైన స్థలం ఆక్రమణలో ఉందని, చర్యలు తీసుకోకపోవడంతో ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ కళాశాలలో పూర్వ విద్యార్థిగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, వీరితోపాటు ఎందరో మహానుభావులు, విద్యావేత్తలు, ఎమ్మెల్యేలు, జడ్జిలు, గవర్నర్లు, వి ఎం సి మేయర్లు ఈ కళాశాలలో చదివిన విద్యార్థులేనని, అయినా ఆక్రమణలో ఉన్న స్థలాన్ని స్వాధీనం చేసుకోవడంలో జాప్యాన్ని గర్హనీయమన్నారు. చంద్రబాబు జోక్యం చేసుకొని విద్యాశాఖమంత్రి, కలెక్టర్ కు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు పూర్వ విద్యార్థుల సంఘ -మిగతా 2 లో ...

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వర్క్ షాప్ ను జయప్రదం చేయండి: ఈశ్వరరావు

వివరాలు 8 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : బుధవారం సా॥ : 6:22
సహారి : గురువారం ఉ॥ 4:59

పేదల ఇళ్ల స్థలాలకే... మొదటి ప్రాధాన్యత

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదల ఇళ్ల స్థలాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇవ్వాలని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు పేదలకు -మిగతా 2 లో ...

మందు విక్రేతలు నిబంధనలు పాటించాలి

సీపీ రాజశేఖరబాబు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: మందుల విక్రేతలు నిబంధనలు పాటించాలని విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖఅబాబు అన్నారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్‌లో ఆన్‌లైన్ మెడికల్ సేల్స్ ప్రతినిధులు, మెడికల్ షాప్స్ అసోసియేషన్ ప్రతినిధులతో డ్రగ్స్, కాస్మోటీక్సస యాక్ట్ 1940లో పొందుపర్చిన షెడ్యూల్ ప్రకారం డ్రగ్స్, స్టోరేజ్, విక్రయ, వినియోగ నిబంధనల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ రాజశేఖరబాబు మాట్లాడుతూ నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ పదార్థాల యాక్ట్ 1985, డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940లలోని నిబంధనలకు క్షణ్ణంగా వివరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్‌లో డ్రగ్స్ స్ట్రీప్స్‌పై ఎరుపు రంగు ఎన్ఆర్ఎక్స్ లేబుల్ కలిగి ఉంటుందని తెలిపారు. ప్రిస్కిప్షన్ పరిశీలించి మందులు విక్రయాలు చేయాలన్నారు. వీటి విక్రయాలను ప్రత్యేక రిజిస్టర్ బుక్‌లో నమోదు చేయాలని తెలిపారు. నకిలీ పత్రాలతో మందులు కొనుగోలు వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ, యాంటి నార్కోటిక్ ఇన్‌ఛార్జ్ ఏసీపీ ఎస్.కిరణ్ కుమార్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమార్, నార్కోటిక్ సెల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఈగల్ టీమ్ ఎస్ఐ వీరాంజనేయులు, మెడికల్ షాప్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

24, 25 తేదీల్లో సమ్మెను జయప్రదం చేయండి

జోనల్ కార్యాలయాల వద్ద నిరసనలో బ్యాంకు ఉద్యోగుల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : యునైటెడ్ ఫోరమ్ అఫ్ బ్యాంకు యూనియన్స్(యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు ఈ నెల 24, 25 తేదీల్లో జరగనున్న దేశవ్యాప్త బ్యాంకు సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ గుంటూరులోని వివిధ బ్యాంకుల అడ్మినిస్ట్రేటివ్/జోనల్/రీజినల్ కార్యాలయాల వద్ద బ్యాంకు ఉద్యోగులు మంగళవారం పెద్దఎత్తున నిరసన తెలిపారు. దీనిలో భాగంగా ఇండియన్ బ్యాంక్ అమరావతి జోనల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఇండియన్‌బ్యాంక్ వద్ద ఏపీటీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోమటి రామకృష్ణ, ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఐబీఈఏ తరుపున పి.కిషోర్, సీపీఐ నాయకులు పచ్చల శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ఎన్నో నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఐదు రోజుల బ్యాంకింగ్ పని దినాలను -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఆర్ఆర్ ఆక్రమణ స్థలం స్వాధీనం చేసుకోవాలి

సభ్యులకు అనుమతిని ఇవ్వాలని కోరారు. ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కొడాలి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ శ్రీ రాజా రంగయ్య అప్పారావు, వారి కుమారులు రాజా వెంకటాద్రి అప్పారావు వీరు మహోన్నత ఆశయాలతో కళాశాల నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చారని, వీరి ఆశయాలకనుగుణంగా ఎస్ ఆర్ ఆర్ కళాశాల ఎందరో విద్యార్థులను మహోన్నతులుగా తీర్చిదిద్దుతూ ముందుకెళ్తుందని, విద్యార్థులకు అవార్డులు వస్తున్నాయని తెలిపారు. అనంతరం ఆక్రమణ స్థలంలో ఇరువైపులా కళాశాల బోర్డులను ఏర్పాటు నగర పౌరల ఐక్య వర్ధిల్లాలి, ప్రజల ఆస్తిని కాపాడుకుందాం వంటి నినాదాలు పెద్దఎత్తున చేశారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, అధ్యక్షులు లంకా జానయ్య, కార్యదర్శి చిగురుపాటి యుగంధర్, ఉపాధ్యక్షులు ఆళ్ల వేణుగోపాలరావు, కమిటీ సభ్యులు చెరుకూరి కృష్ణ కుమార్, కొడాలి పిచ్చేశ్వరరావు(కెపిరావు), ఎన్ వి ఆర్, మెహబూబ్ అజాం, కళాశాల యాజమాన్య బృందం, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ అలుపెరుగని పోరాటం

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-గంపలగూడెం : సీపీఐ తిరువూరు నియోజకవర్గ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. ఆయన తిరువూరులోని సుంకర వీరభద్రరావు భవన్లో మాలపాటి .ఉదయ్ అధ్యక్షతన జరిగిన సీపీఐ నియోజకవర్గ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు తూము. కృష్ణయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుడ్డి. రాయప్ప, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్. నాగుల మీరా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి. వెంకటేశ్వరావు ,ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల్ .డేవిడ్, ఏ. కొండూరు మండల కార్యదర్శి ముచింతల. వెంకటేశ్వరావు, విసన్నపేట మండల కార్యదర్శి ఎం .త్యాగరాజు, తిరువూరు మండల కార్యదర్శి నృసింహాద్రి. వనమాలి, గంపలగూడెం మండల కార్యదర్శి ఉ న్నం. సాంబశివరావు, గంపలగూడెం మండల సహాయ కార్యదర్శి గౌర రాజు. రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు షేక్ .సుభాని ,సీనియర్ నాయకులు దాడి. ఆదినారాయణ ,పసుపులేటి. వెంకయ్య, షేక్ .హుస్సేన్ పాల్గొన్నారు.

నిస్వార్థపరుడు కుసుమరాజు ప్రకాష్‌రావు

విశాలాంధ్ర-వీరులపాడు: కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఆదర్శవంతుడు కుసుమరాజు ప్రకాష్ రావు అని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనే పూడి శంకర్ అన్నారు. మంగళవారం వీరులపాడు గ్రామంలో వాసిరెడ్డి భాస్కరరావు కమ్యూనిటీ ప్రాంగణ లో ప్రకాష్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్ర కోశాధి కారి ఆర్ పిచ్చయ్య కమ్యూనిస్టు భావజాల సిద్ధాంతాల ను ఉద్దేశించి పాడిన పాటలతో ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొని, గ్రామంలోని సీపీఐ ఆఫీసులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో దోనేపూడిశంకర్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కొరకు కుల మతాలకతీతంగా పార్టీ పరంగానే కాక గ్రామీణ ప్రాంత వైద్యునిగా కూడా పేద ప్రజలకు ఉచితంగా సేవలందించిన గొప్ప వ్యక్తి ప్రకాష్ రావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బెల్లంకొండ చంద్రమోహన్, ఎంపీటీసీ మండూరి ప్రకాష్ రావు, సిపిఎం మండల అధ్యక్షుడు చాట్ల రవి, నందిగామ నియోజకవర్గ సిపిఐ పార్టీ నాయకులు చుండూరు సుబ్బారావు, గ్రామ సిపిఎం పార్టీ నాయకుడు వట్టి కొండ పార్థసారథి, చావా శివాజీ, రాయప్ప, షేక్ సర్దార్, షేక్ గుల్ మహమ్మద్, ఎస్.కె హుస్సేన్, పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

24, 25న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

వెంటనే అమలు చేయాలని, అలాగే బ్యాంకుల్లో ఉన్న తాత్కాలిక సబ్ స్టాఫ్‌ను పర్మినెంట్ చేయాలని, ఐబీఏ వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. 4వ తరగతి చదువుతున్న మాస్టర్ తాడపనేని తారక్ ప్రత్యేక స్లోగన్స్ ఇచ్చి అందరి మన్ననలను చూరగొన్నాడు. ఈ డిమాండ్లను మహిళా విభాగ కన్వీనర్లు సౌమ్య, మంజీరా, హరిత, సౌమ్య దీప్తి, అనురాధ, తిరుపతమ్మ, కవిత, కీర్తన బలపరచగా నాయకులు జీడీసీసీ ప్రెసిడెంట్ రవిచంద్ర రెడ్డి, సుధీర్ గుప్తా, ప్రశాంత్, రామాంజనేయులు, మహేంద్ర, ప్రభు కిషోర్, శివ కృష్ణ, యోబు, అశోక్, రాఘవేంద్ర, ప్రసన్న కుమార్, గౌరవ్, కళాధర్, ఇండియన్, కెనరా బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం వద్ద:

నిరసనలో భాగంగా గుంటూరు ఎస్‌బీఐ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎన్‌సీబీఈ తరుపున వి.నరేంద్రకుమార్, పీఎస్ రంగసాయి, షేక్ ఇబ్రహీం, మహమ్మద్ సయ్యద్ బాషా, ఏఐబీఓసీ తరుపున సునీత, కళ్యాణ్, రాంబాబు, బెఫి స్టేట్ ప్రెసిడెంట్ ఎం.సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

జీఓ 5, 6 నిలిపివేతపై హర్షం

విశాలాంధ్ర-విజయవాడ : ఆటోనగర్ వాసులను నిద్ర లేకుండా చేసిన జి.వో 5,6లను రాష్ట్ర ప్రభుత్వం నిలపుదల చేయడంతో యంఎస్‌యంఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ విజయవాడ హర్షం ప్రకటించింది. మంగళవారం ఆటోనగర్ లోని అసోసియేషన్‌లి విజయవాడ ఆటో క్లస్టర్ ట్రేడ్ సెంటర్ బిల్డింగ్ ఇఆర్ మలినేని నారయణ ప్రసాద్ కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బాయన వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ రామచంద్రరావు జివో నంబర్ 41 తెచ్చిన ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు , పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్‌కు, ఎమ్మెల్యే గద్దే రాంమోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆటోనగర్ అభివృద్ధికి ఆటంకంగా మారిన జీవోలను రద్దు చేయమని కోరడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. చిన్న కార్మికులు ఉండే ఆటోనగర్ స్వయం కృషి తో ఏదిగిందని సంవత్సరానికి రూ 1500 కోట్లు రెవిన్యూ ఇస్తున్నామని అన్నారు.ఎన్నో అటుపోటులకు తట్టుకొని ఆటోనగర్ అభివృద్ధి చెందని చెప్పారు.ఈ కార్యక్రమంలో విఐఈఎంఏ కార్యదర్శి టీవీ నాగేశ్వరరావు, ఐలా ఛైర్మన్ దుర్గాప్రసాద్, జెఆర్టీ టాటా ఐలా ఛైర్మన్ వినోద్ బాబు మాజీ కార్యదర్శి ఎం ఎస్ ఎం ఇఐఎ,రమేష్,బాబు ,సాంబశివరావు, వై మూర్తి,వేంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

'గీత్'తో నైపుణ్యాభివృద్ధి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, విద్యార్థులను అధునాతన ఉద్యోగాలకు సన్నద్ధులను చేసేందకు 'గ్రాడ్యుయేట్ ఎంప్లాయిబిలిటీ ఎన్ హాన్స్ మెంట్ ట్రైనింగ్' (గీత్) శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లెర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ సౌత్ రీజినల్ హెడ్ ఆర్. పురుషోత్తం అన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్, సుజనా ఫౌండేషన్, లెర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ సంస్థల సహకారంతో కె.బి.ఎన్. కళాశాలలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురుషోత్తం మాట్లాడుతూ ఉపాధి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, చదువు పూర్తి కావటంతో నే విద్యార్థులను ఉద్యోగాలకు సన్నద్ధులను చేసేందుకు 'గీత్' ప్రోగ్రాం ప్రారంభించినట్లు చెప్పారు. కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ 80 గంటల పాటు ప్రత్యేక విధానంలో శిక్షణ ఇచ్చేందుకు వివిధ రంగాల్లో నిపుణులు ఈ శిక్షణలో భాగస్వాములు అవుతున్నట్లు చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ పి. ఎల్. రమేశ్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు తెలుసుకుని, వాటికి అనుకూలంగా నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ నూతన సాంకేతిక విధానాలపై అవగాహన పెంచుకోవడం, భావ ప్రసార నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా మాత్రమే ప్రస్తుత ఉద్యోగ మార్కెట్లో పోటీ తట్టుకోగలగటం సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ అంకితభావం, కృషి ఉంటే తప్పనిసరిగా విజయం సాధించడం తేలిక అవుతుందన్నారు. సుజనా ఫౌండేషన్ ప్రతినిధి పైలా సురేష్ మాట్లాడుతూ, విజయవాడ వెస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి సహాయంతో ఈ కార్యక్రమం కేబీఎన్ కళాశాలకు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ, కెరీర్ అభివృద్ధి అవకాశాలను అందించడంలో సుజనా ఫౌండేషన్ సంపూర్ణంగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి పి. రవీంద్ర పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం , మున్నలూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.03/2025 తేది : 10-03-2025

ఎన్.టి.ఆర్.జిల్లా కంచికచర్ల మండలం, **మున్నలూరు గ్రామ పంచాయతీ 2025-26 సం॥నకు** గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై- **02 (ఇద్దరు వ్యక్తుల సేవలు)** వినియోగించుకొనుటకు **2 (ఇద్దరు వ్యక్తుల సప్లయి** కోరుచూ ది. **5-03-2025వ తేదీ ఉదయం 11గంటల** వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 3 గంటలకు** అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళ అందు అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	టెండరు వివరములు	టెండరు కాలము	ధరావతు
1	2	3	4
1	గ్రామపంచాయతీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు 1 (ఒకరు) వ్యక్తి సేవలు.	ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు (ఒక సంవత్సర కాలము)	1000/-
2.	గ్రామ పంచాయతీ ఏరియాలో మంచినీటి సరఫరా ట్యాంకు ఆపరేటరు పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తి సేవలు.	డిటో	

గమనిక : 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధుల లభ్యత బట్టి చెల్లించుట జరుగును.

సం/- కొంగర మురళి, సర్పంచ్, మున్నలూరు
సం/- రామావతు పి.నాయక్, కార్యదర్శి, మున్నలూరు

గ్రామ పంచాయతీ కార్యాలయము - గనిఆత్కూరు

కంచికచర్ల మండలం, యన్.టి.ఆర్.జిల్లా

టెండర్ ప్రకటన

కంచికచర్ల మండలం, గనిఆత్కూరు గ్రామపంచాయతీ కార్యాలయములో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు చేయుటకు గానూ కాంట్రాక్ట్ ఏజెన్సీ పద్ధతిపై సీల్డు టెండర్లను ది.13-03-2025న తేదీన ఉదయం 11.00 గంటలకు ఈ దిగువ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శిచే కానీ లేక వారి అనుమతి పొందిబడిన వారిచే కానీ తీసుకొనబడి అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున మధ్యాహ్నం 12.00 గంటలకు తెరువబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరములు	కాలము	ధరావత్తు
1	మంచినీటి సరఫరా నిర్వహణ-1 (ఒకరు)	ది.1-4-2024 నుండి ది.31-03-2026 వరకు	1000/-
2	వీధిదీపముల నిర్వహణ -1 (ఒకరు)		
3	పారిశుద్ధ్యం నిర్వహణ -2 (ఇద్దరు)		

గమనిక : గతంలో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును. 3) టెండరు స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామ పంచాయతీకి కలదు.

శ్రీ షేక్ ఇబ్రహీం, సర్పంచ్, గనిఆత్కూరు
ఇ.కరుణ, కార్యదర్శి, గనిఆత్కూరు

గ్రామ పంచాయితీ కార్యాలయం , గొట్టుముక్కల

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.10/2025 తేది : 05-03-2025

ఎన్.టి.ఆర్.జిల్లా కంచికచర్ల మండలం, **గొట్టుముక్కల గ్రామ పంచాయతీ 2025-26 సం॥నకు** గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై **06 (అరుగురు).** **ది. 12-03-2025వ తేదీన ఉదయం 11.00గంటల** వరకు సీల్డు టెండర్లు తెరువబడును.

వ.నెం.	వివరములు	టెండరు కాలము	ధరావతు
1	గ్రామపంచాయతీ పరిధిలో రక్షిత మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యము, వీధి దీపముల నిర్వహణ పనులు, 6 (అరుగురు) వ్యక్తులచే నిర్వహించుటకు	ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు (ఒక సంవత్సర కాలము)	1000/-

గమనిక : 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధుల లభ్యత బట్టి చెల్లించుట జరుగును.

సం/- టి.రాజ్‌కుమార్, సర్పంచ్, గొట్టుముక్కల
సం/- సి.హెచ్.వనిత, కార్యదర్శి, గొట్టుముక్కల

గ్రామ పంచాయతీ కార్యాలయము - కొత్తపేట

కంచికచర్ల మండలం, యన్.టి.ఆర్.జిల్లా

టెండర్ ప్రకటన

కంచికచర్ల మండలం, కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయములో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు చేయుటకు గానూ కాంట్రాక్ట్ ఏజెన్సీ పద్ధతిపై సీల్డు టెండర్లను ది.15-03-2025న తేదీన ఉదయం 11.00 గంటలకు ఈ దిగువ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శిచే కానీ లేక వారి అనుమతి పొందిబడిన వారిచే కానీ తీసుకొనబడి అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున మధ్యాహ్నం 12.00 గంటలకు తెరువబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరములు	కాలము	ధరావత్తు
1	మంచినీటి సరఫరా నిర్వహణ-1 (ఒకరు)	ది.1-4-2024 నుండి ది.31-03-2026 వరకు	1000/-
2	వీధి దీపముల నిర్వహణ -1 (ఒకరు)		
3	పారిశుద్ధ్యం నిర్వహణ -1 (ఒకరు)		

గమనిక : గతంలో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును. 3) టెండరు స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామ పంచాయతీకి కలదు.

ప్రత్తిపాటి లక్ష్మి సునీత, సర్పంచ్, కొత్తపేట
బి.రాజ్యలక్ష్మి, కార్యదర్శి, కొత్తపేట

శీలంవారిపాలెం రామాలయంలో నగలు అపహరణ

విశాలాంధ్ర-ఘంటసాల : శ్రీకాకుళం గ్రామ శివారు శీలం వారిపాలెంలోని శ్రీ కోదండ రామాలయంలో దొంగతనం చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మంగళవారం తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు శీలంవారిపాలెం రామాలయంలో మైక్ పెట్టడానికి కమిటీ సభ్యులు, పూజలు నిర్వహించడానికి అర్చకులు ముక్కేవి విష్ణువర్ధన్ యధావిధిగా వెళ్లేసరికి దేవాలయం తలుపులు తెరచి వున్నాయి. అనుమానం వచ్చి పరిశీలించగా రామాలయం మెయిన్ గేట్, అంతరాలయం తలుపుల తాళాలు పగలుగొట్టి ఉండటంతో పాటు ఆలయంలో సామానులు చిందరవందరగా ఉండటంతో దొంగతనం జరిగినట్లు అనుమానంతో ఇతర కమిటీ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘంటసాల ఎస్ఐ కె.ప్రతాప్‌రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆలయం లోని సీతారాములు, లక్ష్మణుడు, హనుమంతుడుకు ఉన్న నాలుగు వెండి కిరీటాలు, సీతమ్మ వారి రెండు సూత్రాలు ఉన్న బంగారు మంగళసూత్రం, రాముల వారికి వేసిన వెండి జధ్యం, వెండి బొట్టు, పళ్లెం, వెండి తుటారం (శటగోపం) సుమారు రూ. 4 లక్షలు విలువైన వస్తువులు అపహరణకు గురైనట్లు కమిటీ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అందిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మువ్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్

విశాలాంధ్ర-కూచిపూడి : వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కాలేజ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో బుధవారం కళాశాల అకాడమిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాధవి వివరించారు. ఈ ఆడిట్ కార్యక్రమానికి విచ్చేసిన కైకలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులుడాక్టర్ ఇమ్మానుయేలు, విజయవాడఎస్ ఆర్ ఆర్ అండ్ సి వి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులుగంగాధరరావు విచ్చేసి కళాశాలలోనిఅన్ని విభాగాలను తనిఖీలు నిర్వహించారు. కళాశాల భౌతిక మౌలిక వనరులపై, నిర్వహిస్తున్న విద్యాబోధనపై సంతృప్తిని వ్యక్తపరిచారని వివరించారు. ఈ నివేదికను కళాశాల విద్యా కమిషనర్ కు అందచేస్తారనిప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్.కేఆర్ మంజుల అకడమిక్ ఆడిట్ కోఆర్డినేటర్ జి కరుణశ్రీ, అధ్యాపకులుడాక్టర్ ఎల్ వి కృష్ణారావు జి సురేష్ బాబుపాల్గొన్నారు

బైక్ అదుపుతప్పి గాయాలు

విశాలాంధ్ర-వత్సవాయి : ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకునికి గాయాలైన సంఘటన మక్కపేట- చిల్లకల్లు పెద్ద కాలువ సమీపంలో చోటు చేసుకుంది సేకరించిన సమాచారం మేరకు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన రాజేష్ మక్కపేటలో గోల్డ్ షాప్ నడుపుతున్నాడు తన బంధువులు చిల్లకల్లులో తనకోసం ఎదురు చూస్తున్నారని రాజేష్ ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఉండగా రోడ్డు పక్కనే ఉన్న ఇసుకలోకి ద్విచక్ర వాహనం దూసుకుపోవడంతో రాజేష్ గాయాల పాలయ్యాడు క్షతగాత్రున్ని వాహన చోదకులు 108 లో జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

కొనసాగుతున్న ఉపవాస ప్రార్థనలు

విశాలాంధ్ర పెదపారుపూడి : మండలంలోని 19 గ్రామల క్రీస్తు దేవాలయాలలో ఉపవాస ప్రార్థనలు కొనసాగుతున్నట్లు సి బి సి ఎన్ సి ఉయ్యూరు వెస్ట్ ఫీల్డ్ అధ్యక్షుడు డాక్టర్ తిరువీధి పీటర్ మంగళవారం అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ, మహేశ్వరపురం గ్రామల క్రీస్తు దేవాలయంలో ఉపవాసం దీక్ష చేస్తున్న క్రైస్తవుల గురించి, క్రీస్తు మార్గంలో నడిచే విధానం గురించి, ఆయన భక్తులకు బోధించారు.

మురళికి జోహార్లు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కృష్ణలంక చలసానినగర్ 18వ డివిజన్ పార్టీ సభ్యుడు మాలపోలు మురళి మంగళవారం ఉదయం 6 గంటలకు మృతి చెందారు. కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మురళితో పాటు పలువురు ఆయన కుటుంబ సభ్యులు కమ్యూనిస్టుపార్టీలో తమ తుదిశ్వాస వరకు పనిచేశారు. ఆయన కుటుంబ సభ్యులైన మాల పోలు తిరుపాల్, మాలపోలు శౌరమ్మ, మాలపోలు జాన్ వీరందరూ కమ్యూనిస్టు భావజాలంతో పార్టీకి అంకితభావంతో పనిచేశారు. మురళి పెదనాన్న అయిన పార్టీకి పెద్దతిక్కుగా ఉన్న మాలపోలు బాలస్వామి నాటి భాస్కరరావు పేటలో హత్యకు గురయ్యారు. మురళి మరణవార్త తెలిసిన వెంటనే సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు, 17, 18 డివిజన్ల ఇన్‌ఛార్జ్ సంగుల పేరయ్య, డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శి కూరాకుల స్టాలిన్, డివిజన్ కోశాధికారి పాశం ఆంజనేయులు, పార్టీ నాయ కులు జెల్ది చిన్నారావు, స్థానిక సీనియర్ నాయకులు, పార్టీ సభ్యులు తదితరులు మురళి మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

వైద్యంలో అంతర్జాతీయ ఆణిముత్యం డాక్టర్ నోరి

విశాలాంధ్ర-పమిడిముక్కల: కేన్సర్ వ్యాధికి ప్రభుత్వ సలహాదారు అంతర్జాతీయ కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు తన స్వగ్రామం "మంటాడ" ని సందర్శించి ఆనందించారు. మంగళవారం డాక్టర్ నోరి మంటాడ లోని శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ని దర్శించుకుని తాను రచించిన "మంటాడ టు మ్యాన్ హ్యటన్" పుస్తకాన్ని విజయవాడ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చే ఆవిష్కరణ చేసి ఆ ప్రతులను స్వగ్రామమైన మంటాడ లో అందరికి ఇచ్చారు.అనంతరం నోరి వారి కుటుంబం నివశించిన గృహానికి వెళ్ళి ప్రస్తుతం ఆ ఇంట్లో నివశిస్తున్న ఎన్.ఎ.కే.స్వామి కుటుంబం తో మధుర జ్ఞాపకాలు ముచ్చటించారు.తాను చదువుకున్న పాఠశాల,గీతా మందిరం లను సందర్శించారు.తొలుత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో డా,,నోరి కి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంటాడ పేరు విదేశాల్లో ముద్రవేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కషాయం పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-ఘంటసాల: పొగాకు కషాయం తయారీపై రైతులకు మండల పరిధిలోని తాడేపల్లి గ్రామంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి. సుధారాణి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గ్రామీణ పని అనుభవ కార్యక్రమంలో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తాడేపల్లిలో పురుగుమందులు పిచికారి చేసే సమయంలో పొగాకు కషాయం తగిన మోతాదులో వినియోగిస్తే రసం పీల్చే పురుగులు ఆశించడాన్ని కొంతమేరకు నివారించుకోవచ్చన్నారు. పెట్టుబడి తగ్గించుకోవడానికి పొగాకు కషాయం దోహదపడుతుందని రైతులు ఇంటి వద్ద తయారు చేసుకోవచ్చని ఆ విధానాన్ని విద్యార్థులు చేసి చూపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పర్చూరి సుభాష్ చంద్రబోస్ శాస్త్రవేత్తలు డా.నవీన్, డా రేవతి కళాశాల విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాలు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: తడి-పొడి సంపద కేంద్రాలను అభివృద్ధి చెందేలా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రత్యేక అధికారి ఎం.ఎన్.మణి అన్నారు. మంగళవారం సంపద కేంద్రాన్ని, తాగునీటి సరఫరా ని అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించి జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ డి.వెంకటేశ్వర రావు సర్పంచ్ కలపాల రాంబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్ష పదవికి గరిమెళ్ల నామినేషన్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి ఈ నెల 23వ తేదీన విజయవాడ స్వాతంత్ర సమర యోధుల భవనంలో జరిగే ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్టీఆర్ జిల్లా నెక్స అధ్యక్షులు గరిమెళ్ళ శివనాగేశ్వరరావు పోటీ చేయనున్నారు. ఈ పోటీలో భాగంగా రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాష్ట్ర అడహక్ కమిటి కో-ఆర్డినేటర్ కె.గోవిందారావుకు ఎన్నికల కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు.

TO WHOM IT MAY CONCERN

This is for the information of all concerned that ID Card bearing **Serial No.1123812** have been reported lost/misplaced/stolen to the company. You are warned against any transactions in cash/Cheque/DD against the above ID CARD Any person/entity paying any money against any of the aforesaid id card shall be doing so at his/her/its own risk and peril as the payment so made shall not constitute valid discharge of obligations for payment of any dues of the Company. All transactions conducted inspite of the notice will be at the sole risk as to consequence of persons involved in such transaction and the company will not be liable in any manner whatsoever.

SBI CARDS & PAYMENT SERVICES PVT LIMITED
Unit Nos. 3C, 3D & 3E, 3rd Floor, Queens Plaza 1-8-382, Queens Plaza, S.P. Road, Secunderabad, TG- 500003. India

బిట్ కాయిన్స్ పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బిట్ కాయిన్స్ పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలని యాంటీ క్రైం బ్యూరో ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ మీర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవిన్యూ,బి.యస్.ఎన్.ఎల్ లో ఉన్న ఇద్దరు మహిళలు ప్రభుత్వ ఉద్యోగుల ముసుగులో సామాన్య ప్రజల వద్ద కోట్ల రూపాయల మోసానికి పాల్పడ్డారని ఆరోపించారు.కోట్ల రూపాయలు అమెరికాలో పెట్టుబడిగా పెట్టారన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు మోసాలకు పాలు పడ్డారని కేసు పెడదామన తిరుపతి జిల్లా పోలీసులను ఆశ్రయిస్తే సహకరించలేదన్నారు.ఈ విషయంలో హైకోర్టులో రిట్ వేశామన్నారు.ప్రభుత్వ ఉద్యోగులను అడ్డం పెట్టుకుని సామాన్యులను మోసం చేస్తు కోట్లు దండుకుంటున్నారన్నారు.ఈ మోసాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా ఎఫ్ఐఆర్ నమోదు చేయట్లేదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకువెళ్తామన్నారు.రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ తమ విధులు సక్రమంగా బాధ్యతగా ఉంటేనే ప్రజలు భద్రతతో ఉంటారని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ విజయవాడ

First Appeal No. FA/698/2024

మధ్య

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
ప్రతినిధి దాని జోనల్ మేనేజర్ ద్వారా — అప్పీలుదారు

మరియు

బోనగిరి లక్ష్మీ కాంతరావు — ప్రతివాది

Notice to Respondent

బోనగిరి లక్ష్మీ కాంతరావు
తండ్రి: లేటు బోనగిరి శ్రీ లక్ష్మీకాంతం,
డోర్ నెం.23-24-52, SF-1, గణేష్ నిలయం,
బ్రహ్మయ్య పంతులు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-520 011

పేపరు ప్రకటన ద్వారా ప్రతివాదికి నోటీసు

విజయవాడలోని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ కృష్ణ-II ద్వారా 2020 C.C. నం.30/2020 లో జారీ చేయబడిన ఆదేశాలకు వ్యతిరేకంగా అప్పీలుదారు/దరఖాస్తు దారు గౌరవనీయ రాష్ట్ర కమీషన్ ముందు ద్వారా అప్పీలు A/698/2024 దాఖలు చేశారు. 07.04.2025 న ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా లేదా ప్లీడరు ద్వారా హాజరు కావాలని మీకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడింది.

పైన పేర్కొన్న రోజున హాజరు కాకపోతే, మీరు లేనప్పుడు పై అప్పీల్ విచారించబడి నిర్ణయించబడుతుందని గమనించండి.

తదుపరి విచారణ తేదీ: 07.04.2025

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ ఆదేశం ప్రకారం

హేమాద్రి చంద్రకాంత్
అప్పీలుదారు తరుపు న్యాయవాది
కృష్ణలంక, విజయవాడ-520 013

సూపర్ సిక్స్ అమలు చేయకపోతే పోరాటం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో అశతో కూటమి ప్రభుత్వానికి అధికారం కల్పిస్తే వారు మాత్రం స్వప్రయోజనాలు కాపాడుకొవటం కోసమే కృషి చేస్తున్నారని అంటూ జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ దుయ్యబట్టారు.మంగళవారం గాంధీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా రాజకీయ, అర్థిక,శాంతిభద్రతలు లేకుండా పోయ్యాయని అన్నారు.రాష్ట్రంలో ఉద్యోగాలు కల్పన లేకవటంతో యువత,నిరుద్యోగులు తీవ్ర నిరాశ,నిస్పృహలతో ఉన్నారన్నారు. అధికారంలోకి రాగానే మొత్తం 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.గత వైసిపి హయాంలో లోకేష్ ఇబ్బంది పడొచ్చు కానీ న్యాయపరంగా ఎదుర్కొవాలి తప్ప కక్ష సాధింపులో భాగంగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయటం మంచిది కాదని హితవు పలికారు.అధికారం చేతిలో ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు చేయకూడదనీ రెడ్ బుక్ సంస్కృతి మంచిది కాదనీ హెచ్చరించారు.ఎస్సి ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎందుకు సమకూర్చలేదని ప్రశ్నించారు.జగన్ ప్రభుత్వంలో 13 లక్షల కోట్ల అప్పు ఉందని సాక్షాత్తు ఇప్పటి అర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఊదర గొట్టారని ఇపుదు అధికారంలోకి రాగానే మొత్తం 3,93,000 కోట్ల రూపాయల అప్పు మాత్రమే ఉందని మాట్లాడుతున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం చేత పట్టుకొని పరిపాలన చేయాలి తప్ప కక్ష సాధింపు రాజకీయాలు తగవని,.లేదంటే 2024 ఎన్నికల్లో వైసిపికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి. పడుతుందనీ హెచ్చరించారు.సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం త్వరగా అమలు చేయాలనీ లేదంటే తప్పకుండా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని పోరాటం చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పరసా సురేష్,తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాకి కదిలిన కార్మికులు

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపులో భాగంగా మహా ధర్నా కార్యక్రమానికి మచిలీపట్నం నుండి కార్మికులు మంగళవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్ సమస్యలు ఎంతోకాలంగా పరిష్కారానికి నోచుకోలేదని దీనికి తోడు ఇప్పటి ప్రభుత్వం రాగానే ఆప్కాసు ను రద్దు చేస్తామని ప్రైవేట్ ఏజెన్సీలకు మధ్యవర్తులకు అప్పచెప్పుతామని ప్రకటించారని, దీనిపై కార్మికులు ఆందోళన చెందారని అన్నారు. ఎప్పటినుండో కార్మికులకు పర్మినెంట్ చేయమని కనీస వేతనం ఇవ్వమని ఎన్నోసార్లు అడిగారని, ఇప్పటికైనా కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు ఇవ్వాలని లేని పక్షంలో కార్మికుల సమస్యలపై మునుముందు సమ్మెలోకి దిగటా కైనా వెనుకాడేది లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ, సహాయ కార్యదర్శి కర్నాటి అర్జునరావు, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ ,గుర్రం దుర్గారావు సంగం రెడ్డి కోటి, నజీర్, మౌలాలి, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షలకు 15 సెంటర్లు : ఎంఈఓ

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 17వ తేది నుండి 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గుడివాడ అర్బన్, రూరల్‌లో 15 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ తెలిపారు. మంగళవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంఇఓ బాలాజీ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ఈ నెల 17వ తేది నుండి 31వ తేది వరకు జరుగుతయన్నారు. గుడివాడ, టౌన్, రూరల్ మండలలో 15 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూరల్ మండలంలోని మోటూరులోని గురకుల పాఠశాలలో 1సెంటరు, అర్బన్ పరిధిలో పట్టణంలో 14 సెంటర్లు ఫాదర్ బియంకీ, మాంటిసోరిలలో 2 సెంటర్లు, ఏజికె, ఎస్‌పిఎస్, నలంద్ర, ఎకెటిపి, విశభారతీ, విద్యాలయ, త్రివేణి, హోలీ క్రాస్, ఉషోదయ, బేతవోలు జరుగుతాయన్నారు.

‘పది’లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 17వ తేదీ నుంచి జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఇష్టపడి చదివి నూరుశాతంఉత్తీర్ణతను పొందాలని కృష్ణాజిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జి రమేష్, సూచించారు. ఆయన బుధవారం అవనిగడ్డ డివిజన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఏ దివ్య తో కలిసి మొవ్వమండలంలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్, మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లోనివిద్యార్థులకే కాకుండా బీసీ హాస్టల్ లో చదివే పిల్లలకు పలు సూచనలు ఇచ్చారు. పరీక్షలు మరొక వారం రోజుల్లోకి రావడంతో సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని సూచించారు.జిల్లాలో బీసీ హాస్టల్ పిల్లలు143మంది చదువుకుంటున్నారని వీరంతా అత్యధికమార్కులుతో ఉత్తీర్ణత పొంది ఉన్నత చదువులలో ప్రభుత్వం అందించే అవకాశాలను అందుకని ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. తమ హాస్టల్ లో మూడవ తరగతి నుంచి 12వ తరగతి వరకు 2022 చదువుకుంటున్నారని వివరించారు.

పొలాల్లో ఎలుకల నియంత్రణకు సూచనలు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలంలో వేములపల్లి గ్రామంలో మండల స్థాయి సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఎలుకల నియంత్రణ కు కావాల్సిన విషపు ఎర తయారి విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కె.విజయ్‌కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు వీరబాబు వేములపల్లి సర్పంచ్ పాల్గొన్నారు.

భూములు పరిశీలించిన ఆర్డీవో మాధురి

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామంలోని పలు ప్రాంతాల్లో తిరువూరు ఆర్డీవో మాధురి మంగళవారం భూములను పరిశీలించారు. భూముల పరిశీలన ఎందుకు చేశారనే విషయమై రెవిన్యూశాఖ గోప్యంగా ఉంచటం విశేషం. ఈ గ్రామంలో రెవిన్యూ పోరంబోకు, అటవీ పోరంబోకు, అస్సైన్డ్ భూములు పెద్దమొత్తంలో ఉన్నాయి. ఆయా భూముల్లో చాలాభాగం ఆక్రమణల పాలవ్వగా, అస్సైన్డ్‌భూముల్లో పేదలకు రెవిన్యూశాఖ పట్టాలు జారీ చేసింది. ఈ భూములు కూడా పెద్దమొత్తంలో పెద్దలు తమ చేతుల్లోకి తీసుకుని, అక్కడ ఉన్న విలువైన గ్రావిల్‌ను దూరప్రాంతాలకు తరలించి, సొమ్ము చేసుకుంటున్నారు. పోరంబోకు భూముల్లో ఉన్న కొన్ని కొండలు సైతం తవ్వకాల్లో అదృశ్యమవుతున్నాయి. ఈ విషయాలపై ఆమె విచారణ నిమిత్తం పరిశీలన చేశారా, లేక సౌరఘర్ పథకం ద్వారా ప్రభుత్వం నిర్మించనున్న ప్లాంట్‌కు స్థల సమీకరణ కోసం ఆయా ప్రాంతాల్లో పర్యటించారా అనే విషయాలు తెలియాల్సి ఉంది. ఆర్డీవో మాధురి వెంట విస్సన్నపేట, రెడ్డిగూడెం మండలాల తహశీల్దార్లు, మండలపరిషత్తు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పని భారం తగ్గించండి

విశాలాంధ్ర-కంచికచర్ల : గ్రామ కార్యదర్శులపై మోపుతున్న అధిక పని భారాన్ని తగ్గించాలని గ్రామాల కార్యదర్శులు కోరారు. పని భారాన్ని తగ్గించాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు కంచికచర్ల ఎంపీడీవో బిఎం లక్ష్మికుమారి ని మంగళవారం కలిసి ఈమేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంతో పాటు మిస్సింగ్ సిటిజెన్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ మరియు పలు రకాల వీడియో కాన్ఫరెన్స్ ల కారణంగా పని ఒత్తిడి పెరిగి మానసిక వేదనకు గురవుతున్నామన్నారు. తమపై పడుతున్న పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల లోని వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు నిర్మించాలి

విశాలాంధ్ర-గన్నవరం : ప్రతి పేదవాడికి పక్కా గృహాలు ఐదు లక్షలతో నిర్మించి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండవీరాస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం దావాజిగూడెం వ్యవసాయ కార్మికుల సంఘం తిరివిది సుబ్బారావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కొండ వీర స్వామి మాట్లాడుతూ పట్టణంలో రెండు సెంటు గ్రామాల్లో మూడు సెంటు చొప్పున పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే ధరలు పెరగటం వల్ల ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను వంద రోజుల నుండి 200 రోజులకి పెంచాలని అలాగే రోజువారి కూలీ 700 రూపాయలు ఇవ్వాలని 700 రూపాయలు లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తిరివిది జాన్ సుబ్బారావు ప్రధాన కార్యదర్శి దేవరపల్లి వర దానం తదితరులు పాల్గొన్నారు

కౌలు రైతులకు నూతన చట్టం చేయాలి



విశాలాంధ్ర-కూచిపూడి : శాసనసభ సమావేశాల్లోనే కౌలు రైతులకు కొత్త చట్టం అమలు చేయాలని, కృష్ణా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి నూర్పిడిపూర్తయ్యే వరకు ధాన్యం కొనుగోలు చేయాలని, రబి సీజన్లోసాగైనమినుము పంట క్వింటాల్‌కు రూ.9 వేల చొప్పున రైతుల నుండి కొనుగోలు చేయాలని కోరుతూ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా తరపున మంగళవారం ఉయ్యూరులో ఆర్డీవో బి.ఎస్. హేలాషారోన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోసూరు శివ నాగేంద్ర, పంచకర్లరంగారావు, జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, జిల్లా నాయకులు, బి వి శ్రీనివాసరావు, మరియదాసు, అన్నే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి కళ్యాణోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామ లింగేశ్వర స్వామి(కూచిపూడి) కళ్యాణమహోత్సవాల సందర్భంగా మంగళ వారం కూచిపూడి నాట్య రామం,శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామిదేవాలయ పాలక మండలి పర్యవేక్షణలో కళా రత్నవేదాంతం రాధేశ్యాం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. తొలుత నెమ్మలూరు చంద్రశేఖర్ (ప్రాకర్లపూడి) భాగవతార్. ‘భక్తసిరియాల’ హరికథాగానం శ్రవణానందకరంగా సాగింది. జ్యోతి ప్రజ్వలన అనంతరం కళానృత్యనికేతన్ స్కూల్ ఆఫ్ కూచిపూడి డాక్టర్ బిందు అభినయ్ (హైదరాబాద్) బృందంజతిస్వరం (అఠాణా రాగం, ఆదితాళం), రామాయణ శబ్దం (మోహనరాగం, ఆది తాళం) లను ప్రదర్శించారు. నాట్యచార్యడాక్టర్ వేదాంతంరాధేశ్యాం(కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత దూరదర్శన్ “ఏ” టాప్ గ్రేడ్ ఆర్టిస్ట్ మరియు హంసఅవార్డుగ్రహీత) బృందంచేగొల్లకలాపంను ప్రదర్శించారు. గొల్లభామగా నాట్యాచార్య శ్రీవేదాంతం సిద్ధేంద్ర వరప్రసాద్ (దూరదర్శన్ గ్రేడ్ ఆర్టిస్ట్) సూత్రధారిగా డాక్టర్ వేదాంతం రాధేశ్యాం తమ పరిధిమేరకునర్తించి ఆహుతులను అలరింపజేశారు. పూర్వరంగ ప్రదర్శనలను నాట్యాచార్య ఏలేశ్వరపువెంకటేశ్వర్లుతో పాటురాధేశ్యాంశిష్యబృందం పసుమర్తి వెంకట నరసింహ ఫణింద్ర,శ్రీవాణి,బి.నేహా గౌడ్, సంధ్య, బృందావనం రాధ, డి. చైతన్య, జి. నందిని, జి. రమ్య సాహితి, డి. శ్రావణి పాల్గొన్నారు. భాగవతుల శ్రీనివాస్(విజయవాడ), భాగవతుల బాలకృష్ణ ప్రసాద్(హైదరాబాద్), భాగవతులశరత్.చంద్ర (కూచిపూడి)లను నిర్వహించిన సన్మానంను శాలువాలతో పుష్పగుచ్చాలతో సత్కరించారు.

త్వరలోనే ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : 2014-19 మధ్య తెలుగు దేశం ప్రభుత్వంలో పనులు చేసి ఇంతకాలం బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న వారందరికీ త్వరలోనే న్యాయం జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులు చెల్లించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందుకోసం వినుకొండ నియోజకవర్గం పరిధిలో వైకాపా ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన, ఆన్‌లైన్ నుంచి తొలగించిన వివరాలు మొత్తం క్రోడీకరించి న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వినుకొండ నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు మొత్తం రూ. 148.22 కోట్లు విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేవలం రాజకీయ కక్షతో ఆ బిల్లులన్నీ ఆపేసిన వైకాపా ప్రభుత్వం వాటిల్లో కొన్నింటిని ఆన్‌లైన్ నుంచి కూడా తొలగించి అకౌంట్లు క్లోజ్ చేసిందన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహాయ సహకారాలతో త్వరలోనే పెండింగ్ బిల్లులు చెల్లిందుకు అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం

విశాలాంధ్ర- తుళ్లూరు : యువత పోరు ద్వారా మొద్దు నిద్రపోతున్న కూటమి ప్రభుత్వ కళ్ళు తెరిపిస్తామని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. రాజధాని అమరావతి పరిధిలోని దొండపాడులో 'యువత పోరు' పోస్టర్‌ను మంగళవారం వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. కూటమి నాయకులు ఎన్నికలకు ముందు అన్ని వర్గాలకు హామీలను గుప్పించి, అధికారంలోకి వచ్చిన తరువాత వారిని నిలువునా మోసం చేస్తోందని మండిపడ్డారు. యువతకు ఉపాధి, నిరుద్యోగభృతి అంటూ తీయని మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని, నేడు వారి గురించి పట్టించుకునే పాపాన పోవడం లేదని ధ్వజమెత్తారు. ఈ నెల 12న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే యువత పోరు కార్యక్రమానికి విద్యార్థులు, నిరుద్యోగులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొప్పుల శేషగిరిరావు, మైనేని నాగ మల్లేశ్వరస్వామి, చనుమోలు రామారావు, ఆరేపల్లి జోజి, కొయ్యగూర వినోద్, నేలపాటి నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని పాలపర్రు గ్రామంలో శ్రీ నారసింహ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ముద్దన నారాయణరావు జ్ఞాపకార్థం వారి కుమార్తె పూజిత అదే పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు స్కేల్స్, పెన్సిల్స్ ఇతర పరీక్ష సామాగ్రి మంగళవారం గ్రామ పెద్దల ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొప్పలపూడి రమేష్‌బాబు, జంపని రామారావు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-కాకుమాను : మండల పరిధిలోని వల్లూరు, లింగంగుంటపాలెం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయశాఖ అధికారిని కె.కిరణ్మై పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ హేమంత్, రైతులు పాల్గొన్నారు.

ప్రతి మత్స్యకార కుటుంబానికి భరోసా అందాలి

మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాంజనేయులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో మత్స్యకారుల సంక్షేమ పథకాలపై కనీసం చర్చించకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు అన్నారు. గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని గుర్తుచేశారు. మత్స్యకారులకు పనిభద్రత కల్పించాలని, తీర ప్రాంతంలో మత్స్యకారులకు 25 కిలోమీటర్లకి ఒక జట్టి మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రతి చోట ఫిషింగ్ హార్బర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్య భరోసాను ప్రకటించడం అభినందనీయమని, అయితే రాష్ట్రంలోని ప్రతి మత్స్యకార కుటుంబానికి భరోసా అమలు జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆల్ ఇండియా ఫిష్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పి.రాజాకు ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం తరపున సంతాపాన్ని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో బహిరంగ వేలం పాటలు

విశాలాంధ్ర-పెదకాకాని : మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం 2025-2026, 2026-2027 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఇ-టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలం పాటలు మంగళవారం కోగంటి సుశీల్‌కుమార్, సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అమరేశ్వర స్వామి వారి దేవస్థానం అమరావతి వారి పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. గత సంవత్సరం పాటలు కంటే అధికంగా ప్రస్తుత సంవత్సరం ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్ తెలిపారు. మొత్తం 26 ఐటమ్‌లకు గాను 15 ఐటమ్‌లకు టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలం పూర్తి అయినట్లు, మిగిలిన 11 ఐటమ్‌లైన తలనీలాలు ప్రోగుచేసుకొను, కొబ్బరికాయలు, పూజాసామాగ్రి విక్రయము, బొమ్మలషాపులు, పాదరక్షలు తదితర లైసెన్సు హక్కులకు ఈ నెల 19న ఉదయం 11 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించుట జరుగుతుందని తెలిపారు. పాటలకు సంబంధించిన లైసెన్సు హక్కుల షెడ్యూల్స్‌ను ఈ నెల 16 నుంచి 18 వరకు కార్యాలయ పనివేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పొందవచ్చునన్నారు. 19న ఉదయం 10 గంటల లోపు టెండరు షెడ్యూల్స్‌ను కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్సులో షరతు నిబంధనలకు లోబడి దాఖలు చేయు ఆవకాశం కలదని ఆలయ ఉపకమిషనర్ తెలిపారు.

కలుషితమైన నీటితో ప్రబలుతున్న వ్యాధులపై విద్యార్థినిల పరిశోధనలు

విశాలాంధ్ర-తాడేపల్లి: నీటి కాలుష్యం వలన ప్రజల్లో ప్రబలుతున్న వ్యాదుల తీవ్రత గురించి కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ విభాగంలో నాలుగవ సంవత్సరం చదుతున్న శివాని అంగుపీడు, లిఖిత అనే విద్యార్థినులు అధ్యయనం చేసినట్లు ఆ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జానకి రామయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు, జంతువులు, మొక్కలు నీరు లేకుండా జీవించలేవని అన్నారు. అయితే మన రాష్ట్రంలో ప్రబలుతున్న పలు రకాల వ్యాదులకు ప్రధానంగా కలుషిత నీరే కారణమని తమ విద్యార్థులు చేసిన పరిశోధనలలో తెలిసిందని ఆయన వెల్లడించారు. నీటి కాలుష్యం మానవ ఆరోగ్యానికి ప్రమాదకరమైన అంశంగా ఆయన పరిగణించారు. కీలకమైన నీటి కాలుష్య కారకాలలో ఎరువులు, బ్యాక్టీరియా, పరాన్నజీవులు, మల వ్యర్థాలు, రేడియోధార్మిక పదార్థాలు, పరిశ్రమల వ్యర్థాలు, ఔషధ వ్యర్థాలు ఉన్నాయన్నారు. భారతదేశంలో లాన్సెట్ అధ్యయనం ప్రకారం 2.5 మిలియన్ల ప్రీ-మెచ్యూర్ మరణాలతో నీటి కాలుష్యం చాలా సవాలుగా ఉందన్నారు. కేంద్ర కాలుష్య నివారణ మండలి గణాంకాల ప్రకారం, భారతదేశంలోని 276 జిల్లాలు, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, బీహార్, అస్సాంలలో ఫ్లోరిన్, ఆర్సెనిక్, నైట్రేట్‌లతో కలుషితమైన భూగర్భ జలాలు ఉన్నాయని తెలిపారు. 2022లో భారతదేశం యొక్క డేటా ప్రకారం 491 జిల్లాలలో ఇనుము కాలుష్యాన్ని కలిగిస్తుందన్నారు. 2024వ సంవత్సర అంచనాల ప్రకారం ఆర్సెనిక్-209, యురేనియం-152, క్రోమియం-62లుగా ఉన్నాయన్నారు.వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.ప్రవీణ్ తదితరులు పరిశోధనలు చేసిన విద్యార్థినులను అభినందించారు.

తరగతులను విలీనం చెయ్యొద్దని తల్లిదండ్రుల ఆందోళన

విశాలాంధ్ర, తెనాలి : రెండో వార్డు, హయ్యర్‌పేటలోని కాకి జేసుదాను మెమోరియల్ ఎలిమెంటరీ పాఠశాలలోని 3,4,5 తరగతులను ఐతానగర్ ప్రాథమిక పాఠశాలలో విలీనం చెయ్యవద్దంటూ స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు మంగళవారం మండల విద్యాశాఖాధికారి మేకల లక్ష్మీనారాయణ సమక్షంలో తల్లిదండ్రులు, స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల శాతం తక్కువగా ఉండడంతో 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో విలీనం చెయ్యాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. అందుకు నిరాకరించిన స్థానికులు పాఠశాల వద్ద పెద్దఎత్తున గుమికూడి పేరెంట్స్ కమిటీ, స్థానిక పెద్దల చొరవతో పాఠశాలలోనే తరగతులను కొనసాగించాలని కోరగా, ఎంఈఓ లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నతో మాట్లాడి ఇదే పాఠశాలలో తరగతులను కొనసాగిస్తామని తీర్మానం చేశారు. స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం నిర్దేశిత విద్యార్థులతో మాత్రమే ఎలిమెంటరీ పాఠశాలలో మోడల్ స్కూల్స్‌గా పరిణితి చెందే అవకాశముంటుందని ఎంఈఓ తెలిపారు. ఎన్‌జీఓ హాస్టల్ నిర్వాహకులతో మాట్లాడి పాఠశాలలో విద్యార్థుల శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లంలో బోధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబటి విజయరాజు, కాకి దేవసహాయం, అందె ధర్మజ్ఞాని, పల్లి తిరుపతమ్మ, పిల్లి నరసింహారావు, నాగార్జున, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విధుల దినోత్సవాన్ని నిర్వహించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రాథమిక విధుల దినోత్సవాన్ని తప్పనిసరిగా ప్రతి పాఠశాలలో నిర్వహించాలని అదే విధంగా నాడు - నేడు పేరుతో నిధులు దుర్వినియోగం వలన గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 31 స్కూళ్లలో నిరుపయోగంగా ఉన్న ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జీవో 117 రద్దు పై జరిగిన చర్చలో ఎమ్మెల్యే మాధవి ప్రసంగించి, జనవరి 6వ తేదీ ప్రాథమిక విధుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... ప్రాథమిక విధుల దినోత్సవ విషయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేసిన సూచన చాలా విలువైనది, దానిని పరిగణంలోకి తీసుకుంటామన్న మంత్రి నారా లోకేష్ హామీనిచ్చారు.

గంజాయి కేసులో ముద్దయి అరెస్ట్

విశాలాంధ్ర-తాడేపల్లి: గత ఎనిమిది నెలల నుండి తప్పించుకు తిరుగుతున్న గంజాయి కేసులోని ఓ ముద్దాయిని తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. తాడేపల్లి పట్టణంలో ప్రకాష్ నగర్ కి చెందిన అక్కల సాయి తేజ పలు గంజాయి కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడు. ఈనెల 7వ తేదీన కృష్ణా కెనాల్ జంక్షన్ వద్ద గంజాయి బ్యాచ్ ఉందన్న సమాచారంతో పోలీసులు మెరుపు దాడి చేశారు. అందులో నలుగురు పట్టుబడ్డారు. సాయి తేజ తప్పించుకు పారిపోయాడు. మంగళవారం ప్రకాష్ నగర్ పాత పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్నాడని తెలుసుకొని సీఐ తమ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడ్ని కోర్టుగా పరుస్తామని సిఐ కళ్యాణ్ రాజు తెలిపారు. తప్పించుకు తిరుగుతున్న గంజాయి కేసులోని ముద్దాయిని అరెస్ట్ చేసినందుకు గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అభినందించారు. ఎస్సై ఎస్ కే ఖాజావలితో కలిసి వివరాలను విలేఖర్లకు తెలియజేశారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు కేఎల్‌పీ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులోని డా. కె.ఎల్.పి పాఠశాల విద్యార్థులు భారత్ రక్షా మంచ్ ఫస్ట్ స్టేట్ లెవల్ సెల్ఫ్ డిఫెన్స్ అండ్ కల్చరల్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో గుంటూరులోని ఎ.సి. ఎం.ఇ. స్కూల్‌లో ఈనెల 9న జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో గెలుపొంది ఈనెల 23న జరిగే జాతీయ స్థాయి పోటీలకు 7వ తరగతి చదువుచున్న సిహెచ్ పూజిత, 6వ తరగతి చదువుచున్న సిహెచ్ పవన్ కళ్యాణ్ లు ఎంపికైనట్లు పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. కె.కృష్ణ ప్రసాద్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైక్వాండోలో మంచి శిక్షణ ఇస్తున్నామని దీనివలన విద్యార్థులు శారీరక ధారుడ్యము పొందుతారని, శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని పొందుతారని అన్నారు. ప్రిన్సిపల్ జి.రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులకు తైక్వాండోలో శిక్షణ ఇస్తున్నామని గెలుపొందిన విద్యార్థులకు ముందు ముందు బాగా ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు డా. కె.బసవపున్నయ్య, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, ఏ.ఓ. వెంకట్రావు, ప్రిన్సిపాల్ రత్తయ్య, తైక్వాండో శిక్షణ ఉపాధ్యాయులైన బి.కాసి, బి.సాయి విద్యార్థులను అభినందించారు.

బోదకాలు వ్యాధి నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర - దాచేపల్లి : గ్రామీణ మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బోదకాలు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారిక లెక్కల ప్రకారం కృష్ణా నదీ తీరానున్న తంగెడలో 70 మంది బోదవ్యాధి కేసులు ఉన్నాయి. పొందుగల, కేసానపల్లి, గామాలపాడు తదితర గ్రామాల్లోనూ ఈ కేసులు ఉన్నాయి. వీరందరికీ డీఈసీ మాత్రలు, మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచరితతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - దాచేపల్లి : తంగెడలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చల్లగుండ్ల యాకోబు (52) మంగళవారం మృతి చెందారు. నాలుగైదు రోజుల నుంచి అనారోగ్యంతో ఉన్న ఆయన ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తోటి ఉపాధ్యాయులతో పాటు స్థానిక ప్రజలు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన భార్య, పిల్లలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుధవారం ఉదయం తంగెడలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు చెప్పారు.

ప్రణయ్ కేసులో తీర్పు హర్షణీయం

విశాలాంధ్ర-రొంపిచర్ల: ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పు పట్ల దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈరోజు స్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు లోని అంబేద్కర్ నగర్ లో గల డి బీ హెచ్ పి ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ పెరమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు ఇచ్చిందని తెలిపారు కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని రమేష్ కుమార్ తెలిపారు. ఈ కేసులో కోర్టు తీర్పును చూసైనా కుల హత్యలకు పాల్పడేవారు కళ్ళు తెరవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు,ఏడుకొండలు,వెంకట్రావు,సురేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - దాచేపల్లి : నరసరావుపేట లోని డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కృష్ణా నదీ తీరానున్న తంగెడ గ్రామంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకెళ్లాలి. ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డు ఉన్న వారికి కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేస్తారు. ఆపరేషన్ కోసం నరసరావుపేట వరకు రానూ పోను ఉచితంగానే రవాణా సదుపాయం కల్పిస్తారు. కావున ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని ప్రజలను నిర్వాహకులు కోరారు.

గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్‌కు నివాళి

విశాలాంధ్ర - వినుకొండ : ప్రముఖ టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసులు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ 1976 లో టీటీడీ అన్నమయ్య ప్రాజెక్టులో గాయకుడిగా చేరి 2006లో ఉద్యోగ విరమణ పొందారు. అన్నమయ్య కీర్తనలు ఆలపించడంలో స్వరపరచడంలో రికార్డు చేయడంలో పుస్తక ప్రచురణలో జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత ఎప్పుడూ చెరగని చిరునవ్వుతో ఎంతో ఆత్మీయంగా పలకరించే వారు గరిమెళ్ళ అస్తమయం భక్తి సంగీత ప్రపంచానికి తీరని లోటని పట్టణానికి చెందిన ప్రతిభ గానకళా శిక్షణ కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు సంగీత సద్గురువులైన పి. రాజు, మరియు పట్టణ సంగీత కళాకారులు తెలిపారు.

భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి: ఆర్డీఓ

విశాలాంధ్ర-దుర్గి: భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గురజాల ఆర్డీఓ వి.మురళీ కృష్ణ అన్నారు. అమ్మవారి తిరునాళ్ళ(జాతర)ఏర్పాట్లు, సదుపాయాలపై దేవాదాయ ధర్మాదాయ శాఖా ఆధ్వార్యాన అధికారులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పని చేసి తిరునాళ్ళను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈనెల 18న జరిగే సమీక్ష సమావేశానికి అధికారులందరూ ప్రతిపాదనలతో రావాలని పిలుపునిచ్చారు. ఆలయ ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారులు తిరునాళ్ళ విజయవంతం చేయాలని కోరారు. ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ మాట్లాడుతూ సమీక్ష సమావేశంలో చెప్పిన విధంగా అధికారులు తిరునాళ్ళ రోజున అమలు చేయాలన్నారు. ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి సైదమ్మ బాయి మాట్లాడుతూ అధికారులు యాక్షన్ ప్లాన్ త్వరలో అందజేయాలని, అందరం కలిసి జాతరను విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్, ఎంపీడీఓ శివప్రసాద్, డా.వలపా పెద సైదులు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ గోపాల్ సింగ్, పంచాయతీ రాజ్ ఏఈ హనుమంతరావు, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్,విద్యుత్ ఏఈ శ్రీశైలం, ఎస్ఐ వీరయ్య, ఫైర్ మెన్ అప్పలనాయుడు, ఆర్టీసీ ప్రవీణ్, వీఆర్వో మూర్తి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

భూసార పరీక్షలు తప్పనిసరి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం పల్నాడు డీడీఏ ఎమ్ శివకుమారి కోరారు. మంగళవారం మండలంలోని వేలూరు, కుక్కపల్లి వారి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది, ఆహార పోషకాహార భద్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఫార్మర్ ఐడి వచ్చిన వారికి మాత్రమే 2025-26 నుండి సబ్సిడీలో ఎరువులు విత్తనాలు మరియు పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ లు వర్తిస్తాయన్నారు. దుక్కిలో కాంప్లెక్స్ ఎరువులు వాడిన తరువాత పైపాటు గా భాస్వరం, కాంప్లెక్స్ ఎరువులు వాడకూడదని అవగాహన కల్పించారు. రబీ లో వేసిన పంటలు కోతకు వచ్చినవి పంట కోత పూర్తి అయిన తర్వాత అందరూ వేసవి లో భూసార పరీక్షలు చేసుకోవాలని, వేసవి దుక్కులు కూడా చేసుకోవాలని సూచించారు. తెల్ల చౌడు భూములు వాళ్ళు జిప్సం లేని వాళ్ళు మడులు కట్టి నీళ్ళు పెట్టి వదిలేస్తే చౌడు తగ్గుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట సహాయ వ్యవసాయకులు పి మస్తానమ్మ, మండల వ్యవసాయధికారి టి.శ్రీలత, ఏఈవో శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులపై యువత పోరాడాలి

విశాలాంధ్ర - వినుకొండ : గత వైసీపీ ప్రభుత్వం 5ఏళ్ల పాటు మోసం చేసి ఓడిపోయి 10 నెలలు గడుస్తున్నా ఇంకా కొత్త కొత్త విధానాలతో మళ్ళీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేయాలని చూస్తుందని రాష్ట్ర విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులు సంపెంగుల రవికుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. 2019 లో మీరు ఇస్తాం అన్న ఫీజ్ రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో ఇవ్వకుండా ఇస్తాం అనవి కూడా పూర్తిగా ఇవ్వకుండా విడతల వారీగా ఇస్తాం అని చెప్పి 5 సంవత్సరాల్లో 10 విడతలకు గాను, 5 విడతలు కొట్టి, మిగతావి అడిగితే, విద్యార్థులపై అక్రమ కేసులు, కళాశాల యాజమాన్యాలకు లైసెన్స్ రద్దు చేస్తాం అని బెదిరించారని విమర్శించారు. ఇపుడు యువత పోరు అని అనటానికి వైసిపి నాయకులకు సిగ్గు లేదా అన్నారు. మీరు ఆపిన మధ్యన భోజన పథకం తిరిగి అమలు చేశారు. ఇది కనిపించలేదా, మీరు ఇవ్వకుండా ఆపిన ఫీజ్ రీయింబర్స్ మొత్తం ఫీజ్ రీయింబర్స్ మెంట్ కాలేజీలకు జమ చేస్తున్నారు. ఇది మీకు కనిపించలేదా, విద్యార్థులకు మీరు ఇవ్వవలసిన స్కాలర్ షిప్స్ ఇస్తున్నారు. ఇవి మీకు కనిపించలేదా అని ఎద్దేవా చేశారు. మీరు నాశనం చేసిన విద్యార్థుల, భవిష్యత్తుని కూటమి ప్రభుత్వం గాడిన పెడుతుందని ఇకనైనా మోసం చేయటం మానుకోవాలని లేదంటే ఈ సారి 11 సీట్లు కూడా కష్టమే అని సంపెంగుల అన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మార్చ్ 14వ తేదిన పిఠాపురంలోని చిత్రాడలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరగనున్నాయని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. మంగళవారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఛలో పిఠాపురం బ్రోచర్‌ను గుంటూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్న జిల్లా కమిటీ, పట్టణ సభ్యులు, మండల, వార్డు అధ్యక్షులతో కలిసి ఆవిష్కరించారు. పిఠాపురంలోని చిత్రాడలో జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా, నగర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, వీర మహిళలు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు: మధు

విశాలాంధ్ర - వినుకొండ : ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించటమే తమ లక్ష్యమని పల్నాడు జిల్లా ఆర్టీసీ డిపిటిఓ ఎం.మధు అన్నారు. జిల్లా డిపిటివో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన మంగళవారం వినుకొండ ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రజల సౌకర్యార్థం అధికంగా పల్లె వెలుగు బస్ సర్వీసులు నడుపుతున్నప్పటికీ. భారీ నష్టాలు వస్తున్నాయన్నారు. వినుకొండ డిపో 11 కోట్లు నష్టాల్లో ఉందని. నష్టాన్ని అధిగమించేందుకు అధికారులు, కార్మికులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హయ్యర్ బస్ డ్రైవర్లు, ఆర్టిసి కండక్టర్లను చులకన భావంతో చూస్తున్నారని ఆర్.ఎం. దృష్టికి ఓ విలేఖరి తీసుకువెళ్లగా వాస్తవమేనని అలా జరగకుండా కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు ఆవరణ పరిశుభ్రంగా ఉండేట్లు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెహికల్ చెకింగ్ చేశారు. ఇంచార్జ్ డి.ఎం. నాయక్. ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్కే కాజా, ఎస్టిఐ.ధనలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి: పీడీ

విశాలాంధ్ర- దుర్గి: జాబ్ కార్డులు ఇచ్చి ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి అన్నారు. మంగళవారం ఆయన దుర్గి మండలానికి విచ్చేశారు. పంచాయతీ నందు ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న ఫారం పాండ్ పనిని ఆయన పరిశీలించారు. మస్టర్ తనిఖీ, పని ప్రదేశంలో కూలీలకు కల్పించవలసిన ప్రథమ చికిత్స పెట్టె, టెంటు తదితర సదుపాయాలు పరిశీలించారు. ఆయన గడ్డపార చేతపట్టి కూలీలతో కలిసి మట్టి తవ్వారు. అనంతరం ఆయన కూలీలతో సమావేశమై కొలతల ప్రకారం పనిచేసి ప్రభుత్వం నిర్ణయించిన రోజువారి పూర్తి వేతనం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, ఏపీడి మల్లికార్జునరావు, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ ప్రభాకర్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ విజయ, ఏపీవో గంగనబోయిన చిన్న వెంకటేశ్వర్లు, మండల ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

13న మాచర్లలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - దాచేపల్లి : మాచర్ల ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 13న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జాబ్స్ సమన్వయకర్త నానికా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎస్ఎస్ డీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ జాబ్ మేళాలో ఐదు ప్రైవేట్ కంపెనీలు వస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి నుంచి బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు రావాలని తెలిపారు. వయస్సు 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉండాలి. బయోడేటాతో పాటు విద్యార్హతలకు సంబంధించిన ధృవపత్రాల జిరాక్స్ కాపీలు తీసుకురావాలి. పూర్తి వివరాలకు 90105 85360 చరవాణికి ఫోన్ చేయాలి. కావున ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతను ఆయన కోరారు.

ముగిసిన హనుమాన్ చాలీసా పారాయణం

విశాలాంధ్ర - దాచేపల్లి : బొద్దాయి కూడలి ప్రాంతంలో ఉన్న సీతారామస్వామి దేవస్థానంలో 41 రోజులుగా చేస్తున్న హనుమాన్ చాలీసా పారాయణం మంగళవారం ముగిసింది. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కాంక్షిస్తూ నిత్యం సీతారామునికి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ చాలీసా పారాయణాన్ని చదివి వినిపించారు. 41 రోజుల పాటు చేసిన ఈ భక్తి కార్యక్రమంలో వాసవీ బృందంతో పాటు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఆర్డీఓ

విశాలాంధ్ర- దుర్గి: మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, మహాశక్తి పీఠం శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారిని ఆదివారం గురజాల ఆర్డీఓ. వి. మురళీ కృష్ణ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆర్డీఓ, తహశీల్దార్‌కు శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

డాక్టర్ షమా సుల్తానాకు 'ఉమెన్ ఆఫ్ హానర్ అవార్డు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక చుట్టుగుంట సెంటర్ సమీపంలో ఉన్న ఐటీఏ కళ్యాణ మండపం నందు 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు' గుంటూరు రీజినల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ వైద్య రంగంలో విశేష సేవలు అందించిన డాక్టర్ షమా సుల్తానాకు 'ఉమెన్ ఆఫ్ హానర్ అవార్డు'ను గుంటూరు రీజినల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య పరంగా అందిస్తున్న సేవలతో పాటు ప్రైవేట్ డాక్టర్లు కూడా తమ వంతు సేవలు అందించాలని కోరారు. భవిష్యత్తులో డాక్టర్ షమా సుల్తానా పేద ప్రజలకు వైద్య పరంగా మరిన్ని వైద్య సేవలు అందించి మరెన్నో అవార్డులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున రీసెర్చ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి, గుంటూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ సయ్యద్ జవహర్, గుంటూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్స్ అశ్వర్థ నాయక్, రాజేష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పట్టాభిపురం బ్రాంచ్ హెడ్ ఆర్.అశ్విని పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఈ నెల 13న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక, విజయవాడ వారి ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని సుబ్బయ్యతోటలో గల 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు గుంటూరు టౌన్ 2 ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ వై. ఏడుకొండలు తెలిపారు. పరిష్కారం కాని విద్యుత్ సమస్యలు ఏదైనా ఉంటే వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సత్వరమే పరిష్కరించబడుతుందని వెల్లడించారు.

దుష్ప్రచారాల్లో జగన్, వైసీపీకి

ఆస్కార్ అవార్డులు ఇవ్వాలి: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో తప్పుడు, దుష్ప్రచారాల్లో జగన్, వైకాపాకు ఆస్కార్ అవార్డులు ఇవ్వాలంటూ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నాడు బాబాయిని హత్య చేసి పక్కవాళ్ల పైకి తోసేసే ప్రయత్నం చేశారని, అదే రీతిలో 5 ఏళ్లు విద్యా ప్రమాణాలు నాశనం చేసి ఫీజులు ఎగ్గొట్టి, ఇప్పుడు ధర్నాలు చేస్తామంటున్నారని వైకాపా, జగన్ తీరుని తూర్పారా బట్టారు. మంగళవారం అసెంబ్లీలో విద్యావ్యవస్థపై చర్చ సందర్భంగా వైకాపా, జగన్ తీరుపై విరుచుకు పడ్డారు. నాడు-నేడు పేరు చెప్పిన రంగులు వేసుకోవడం తప్ప జగన్ చేసిందేమీ లేదన్నారు. 2018 వరకు దేశంలోనే 3వ స్థానంలో ఉన్న విద్యా ప్రమాణాలు 2024నాటికి పాతాళానికి పడిపోవడం, అసర్ నివేదికలే సాక్ష్యమన్నారు. జగన్ విధానాల దెబ్బకి 2.43 లక్షల మంది డ్రాపౌట్ అయ్యారని, 12 లక్షలమంది ప్రభుత్వ బడులు వదిలేసి ప్రైవేటులో చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. 8వ తరగతి విద్యార్థి కనీసం 2వ తరగతి పాఠాలు చదవలేని దుస్థితి తెచ్చిన వారికి చదువు విలువ తెలుసా అని ప్రశ్నించారు. 117 జీవో తో వేలాది బడులు మూసేయించారని, ఎయిడెడ్ పాఠశాలలకు ఉరి బిగించారని వాపోయారు. 40లక్షల మంది అమ్మఒడి ఎగ్గొట్టారని, కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పథకం కోసం 9 వేల 407 కోట్లు ఇచ్చామన్నారు. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ, జీవో 117 రద్దు చేసినందుకు టీచర్లు ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. జగన్ మధ్యాహ్న భోజన పథకం బిల్లులు కూడా ఇవ్వకుండా ఏడిపించారని, పుస్తకాలు ఇవ్వడం ఆపేశారని గుర్తు చేశారు. ఆ బకాయిలు కూటమి ప్రభుత్వం కడుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థు లకు కాస్మోటిక్స్ ఛార్జీలు జగన్ ప్రభుత్వం బకాయిలు పెడితే ఆ రూ. 22 కోట్ల 52 లక్షలు కూటమి వచ్చాకే కట్టామన్నారు. మధ్యాహ్న భోజనానికి రూ. 110 కోట్లు బకాయిలు చెల్లించామని తెలిపారు. ఇంత జరిగాక కూడా జగన్ ఫీజుల పేరిట ధర్నాలు అంటుంటే మొగుడుని కొట్టి మొగశాలకు ఎక్కినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఇదే కొనసాగితే జగన్‌కు ప్రజలు మళ్లీ బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం, లోకేష్ విద్యాశాఖ మంత్రిగా వచ్చాక మళ్లీ విద్యావ్యవస్థను పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల్లో విలువలు, బాధ్యత, దేశభక్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని, నైతిక విలువలను కూడా ఒక సబ్జెక్టుగా పెట్టి మార్కులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

మందపాటి నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం..

సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్

విశాలాంధ్ర - దాచేపల్లి : పల్నాడు ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ రథ సారథి మందపాటి నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం నాగిరెడ్డి 20వ వర్ధంతి సభను ఇరికేపల్లి కూడలి ప్రాంతంలో ఆయన స్మారక స్థూపం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన షేక్ హుస్సేన్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టుతో పాటు నడికుడి నుంచి బీబీనగర్ వరకు రైల్వే లైన్ నిర్మాణంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. వేల మంది పేదలకు సాగుభూమితో పాటు ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సీపీఐ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఉద్యోగాన్ని కూడా వదులుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరి ఎన్నో పోరాటాలు, ఉద్యమాల్లో పాల్గొని జైలు జీవితాన్ని కూడా గడిపిన చరిత్ర ఆయనదేనన్నారు. పార్టీ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, పత్తిపాటి వెంకట నాగరాజు, అక్కినపల్లి బాలయ్య మాట్లాడుతూ పార్టీతో పాటు పేదల కోసం ఆయన చేసిన త్యాగాలను వివరించారు. మాచర్ల, గురజాలకు ఎమ్మెల్యే గా చేసిన ఏకైక వ్యక్తి ఆయనేనన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి శ్రీరాములు, ముటికిపూడి సర్పయ్య, యద్ల భాస్కర్, షేక్ గాలీసా, కోళ్ళూరి నరసింహారావు, గంగారం మీరావలి, అన్నం సైదులు, లంకా శాంతి, బొమ్ము సైదమ్మతో పాటు మందపాటి నాగిరెడ్డి కుటుంబీకులు, పార్టీ నాయకులు, కార్మికులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబు సేవలు అనిర్వచనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు ఏడు సంవత్సరాల పాటు కార్యదర్శిగా, ఈడీగా అందించిన సేవలు అనిర్వచనీయమని పీఏఎస్ కళాశాల అధ్యక్షులు, విశ్రాంత అదనపు ఎస్పీ కాళహస్తి సత్యనారాయణ కొనియాడారు. భారత పొగాకు బోర్డు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా ఉన్న శ్రీధర్‌బాబు హయాంలో కర్ణాటక, ఏపీలో పొగాకు రైతులకు ఎంతో లాభాలు వచ్చాయన్నారు. దీంతో ఆయన హయాంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రపంచ వాణిజ్య మార్కెట్‌లో దేశ పొగాకు గురించి ఇతర ప్రపంచ దేశాల్లో గుర్తింపు తీసుకుని వచ్చినట్లు తెలిపారు. అనేక ప్రదర్శనల్లో పాల్గొని నాణ్యమైన పొగాకు గురించి అంతర్జాతీయ మార్కెట్‌లో వివరించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రపంచ దిగుమతిదారులు పొగాకుకు మంచి ధరను ఇచ్చి దేశ ఎగుమతిదారుల నుంచి పొగాకు కొనుగోళ్లు చేశారని, దీని వల్ల భారత ప్రభుత్వానికి విదేశీ మారక ద్రవ్యం వేల కోట్ల రూపాయల్లో ఆదాయం సమకూరిందన్నారు. కేంద్ర ఉత్తర్వుల ప్రకారం ఆయనను ఉత్తరాఖండ్‌కు బదిలీ చేశారు. మంగళవారం ఆయన బోర్డు ఈడీగా రిలీవ్ అయ్యారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కాళహస్తి సత్యనారాయణ శ్రీధర్‌బాబును కలిసి అభినందనలు తెలియజేశారు.

మహిళల అభ్యున్నతికి పాటుపడేది టీడీపీనే : ఆలపాటి

విశాలాంధ్ర-మంగళగిరి: మహిళల అభ్యున్నతికి పాటుపడేది టిడిపి పార్టీ అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం మంగళగిరి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి అధికారులకు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పరిపాలన కాలంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం జరిగిందని అన్నారు. 1995 తర్వాత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన చంద్రబాబు నాయుడు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా ఎదగడానికి చంద్రబాబు నాయుడు చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని అన్నారు. బీసీలకు కూడా టిడిపి పార్టీ న్యాయం చేసిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై క్రిమినల్ కేసులు కూటమి ప్రభుత్వం పెడుతుందా అని ప్రశ్నించగా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేశారని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన 25 వేల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశారని విమర్శించారు. వారందరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

గెలుపుకు కృషి చేసిన బీసీ నేతలందరికీ ధన్యవాదాలు: కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చారిత్రాత్మక విజయం సాధించడంలో క్రియాశీల పాత్ర నిర్వహించి, తన గెలుపు కోసం కృషి చేసిన బీసీ నేతలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆలపాటి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజేంద్ర, బీసీ నాయకులతో బీసీల సమస్యలపై ముఖాముఖి ఇష్టాగోష్టి చర్చలు జరిపారు. బీసీల సమస్యల పరిష్కారానికి, సంఘ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించవలసిందిగా బీసీ నేతలు వారిని కోరారు. జనాభాలో సగభాగంగా ఉన్న బీసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమంటూ, బీసీల సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాజేంద్ర హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కన్నా మాస్టారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన్న శంకర్రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పాలేపల్లి మహేష్, మాజీ ఇన్కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ ఎస్ పుల్లారావు, రాష్ట్ర నాయకులు బాదుగున్నల శ్రీనివాస్, కె శివరాం బాబాజీ, కేసన స్వాములు, కోలా అశోక్, జిల్లా నాయకులు అన్నం నాగబాబు,ఉడత శ్రీనివాసరావు, ఆలా శివాజీ, స్వాతి గౌడ్, నరసింహారావు, విజయ భాస్కర్,కిరణ్, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం

విశాలాంధ్ర - వినుకొండ : మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఉన్న అన్ని హోల్ సేల్ వ్యాపారస్తులకు ప్లాస్టిక్ నిషేధ సర్కులర్స్ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా (120 మైక్రాన్స్ కంటే తక్కువ) ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, థర్మకోల్స్ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాసులు, ప్లాస్టిక్ జెండాలు మొదలైనవి అమ్ముటకు ప్రభుత్వం నిషేదించడమైనది. మంగళవారం పట్టణంలోని అన్ని ప్లాస్టిక్ హోల్ సెల్ మరియు రిటైల్ షాపుల నందు రైడ్ నిర్వహించి ఈ విషయంపై అవగాహన కల్పించడం జరిగినది. నిషేధించిన ప్లాస్టిక్ వస్తువులు అమ్మిన లేదా వినియోగించిన 5,000 రూపాయలు జరిమానా మరియు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, నంవత్‌నగర్, రామనామక్షేత్రం 5వ లైను, డోరు నెం. 25-4-135రు కాపురస్తులు **లేటు పసుపులేటి పవన్ కుమార్ గారి భార్య పసుపులేటి నాగేంద్ర కుమారి (సెల్: 9948119644)** అను నేను తెలియజేయునది- **నా భర్త పసుపులేటి పవన్ కుమార్** పేరిట గుంటూరు సిటి, పట్నం బజారు నందలి **94.3/9 చదరపు గజముల** ఆస్తికి సంబంధించి గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం.2513/1994** ఒరిజినల్‌ను **ది.04-03-2025**న నా ఇంటి వద్ద నుండి ఎత్తురోడ్డు వద్ద గల ఫొటోస్టాట్ నిమిత్తం టూవీలర్‌పై వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

LOSS OF PASSPORT

I, **KANDRU GOPI KALYAN** S/o. **Kandru Venkateswarlu**, R/o. Krosuru Post and Mandal, Guntur District, Present: Palnadu District, Andhra Pradesh. I lost my original Passport No: **W3580849** Date of Issue 12-08-2022, Expiry on 11-08-2032 at Vijayawada, while I was travelling at Krosuru, Guntur District, Present: Palnadu District for xerox copies. If anybody finds it, please inform me.

LOSS OF PASSPORT

I, **KANDRU RENUKA** W/o. **Kandru Gopi Kalyan**, R/o. Krosuru Post and Mandal, Guntur District, Present: Palnadu District, Andhra Pradesh. I lost my original Passport No: **W3580850** Date of Issue 12-08-2022, Expiry on 11-08-2032 at Vijayawada, while I was travelling at Krosuru, Guntur District, Present: Palnadu District for xerox copies. If anybody finds it, please inform me.

CHANGE OF NAME

I, YASASWINI THOTA(old name), D/o THOTA SUBBA RAO, BEMS Doctor (Designation) Residing at Flat No.108, Block B, Sri Balaji Fortune Towers, Autonagar, Mangalagiri-522503, Guntur District, A.P., India. I have Changed my Name as **YASASWINII DATTA THOTA** (New Name) , D/o THOTA SUBBA RAO, Hereafter my Name is Known as **YASASWINII DATTA THOTA** (New Name) , D/o THOTA SUBBA RAO.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుసిటీ, శ్రీనగర్ 8వ లైను, డోర్.నెం.7-16-193/1 కాపురస్తులు నూర్ బాషబాజి గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ది.23-01-2019న నల్లపాడు యస్.ఆర్.ఓ.లో రిజిష్టరు కాబడిన విక్రయ ద.నెం.658/2019గా గుంటూరు మున్సిపాలిటీలో చేరిన రెడ్డిపాలెం లొకాలిటీలోని గుంటూరు గ్రామ డి.నెం.361లో య.4-02సెంట్లు భూమిలో వేయబడిన ప్లాట్లలో ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.24బాపతు చ.గ.164-6లు స్థలములో తూర్పు దరిన చ.గ.73-11లు స్థలమును కొనుగోలుచేసి సర్వహక్కులతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్తికి చెందిన లింకుదస్తావేజు అయిన విక్రయ ద.నెం. 3376/2016 యస్.ఆర్.ఓ.గుంటూరులో రిజిష్టరు కాబడిన దస్తావేజు మరియు మరికొన్నిడాక్యుమెంట్లను ది.05-03-2025న కవరులో పెట్టుకొని నాక్లయింటు అరండల్‌పేట 9వ లైనులో గల జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళి జిరాక్స్ తీయించుకొని వస్తుండగా పైన పేర్కొన్న ఒరిజినల్ లింకు విక్రయ ద.నెం. 3376/2016 పోయినది. సదరు దస్తావేజు కోసం నాక్లయింటు ఎంత వెతికిన, అక్కడ పలువురిని విచారించిననూ దొరికియుండలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నా క్లయింటుకు గాని అందజేయగలరు. అట్లు గాక సదరు దస్తావేజును ఎవరైనా దుర్వినియోగ పరచినయెడల నాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

కె.ఏ. విల్సన్, అడ్వకేట్.
3/10 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 94407 52001

విజయవాడ ధర్నాకు తరలిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర-మంగళగిరి : మున్సిపల్ కార్మి కుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం విజయవాడలోని ధర్నా చౌక్‌లో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి మంగళగిరి సీపీఐ కార్యాలయం నుంచి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నాయకులు, కార్మి కులు బయలుదేరి వెళ్లారు. ఆ యూని యన్ గౌరవా ధ్యక్షులు నందం బ్రహ్మేశ్వరరావు, పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు అన్నవరపు ప్రభాకర్, గండికోట దుర్గారావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, కాకర్ల నరసింహారావు తదితరులు ఉన్నారు.

వినుకొండ : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం విజయవాడలో జరుగుతున్న ధర్నాలు జయప్రదం చేయాలని వినుకొండ మున్సిపాలిటీలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్స్, ఇంజనీరింగ్ వర్కర్స్ అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ. "మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని జరుగుతున్న పోరాటానికి కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్ సీనియర్ నాయకులు సంపెంగల అబ్రహం రాజు, రేవెళ్ల శ్రీనివాసరావు, ఎస్. కే నాగూర్, వెలిగొండ శివ, గురుమూర్తి ,సాయి, పెద్దేటి స్వామి, తదితరులు వున్నారు.

ఎకో పార్కులో ప్రవేశ రుసుం తొలగింపు హర్షణీయం

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలోని ఎయిమ్స్ ఆసుపత్రిని అనుకోని ఉన్న ఎకోపార్కులో మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రవేశరుసుం తొలగించడం హర్షనీయమని మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎకో పార్కులోని వాకర్స్‌కు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళగిరి ఎకో పార్కులో మార్నింగ్ వాకర్స్ ద్వారా ఏటా లభించే రూ.5 లక్షలు తన వ్యక్తిగత నిధుల నుంచి చెల్లించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. ప్రవేశరుసు తొలగించడం ద్వారా మంగళగిరిలోని ఎంతో మంది వాకర్స్ కు మేలు చేకూరుతుందని వెల్లడించారు. మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటినీ ఒకొక్కటిగా నెరవేరుస్తూ మాట నిలబెట్టుకుంటున్నారని అన్నారు. దేశంలోనే మంగళగిరిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా చేయడానికి మంత్రి లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, వైసీపీ ప్రభుత్వం లాగా దోచుకో దాచుకో అనే విధంగా అవినీతి, అక్రమాలు అరాచకాలు, దౌర్జన్యాలు కూటమి ప్రభుత్వంలో ఉండవన్నారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని పేదలకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు జరపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గుంటూరు నగరంలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు 2 సెంట్లు స్థలాన్ని కేటాయించి, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు వెంటనే విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక 54వ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్ 9వ లైన్ వద్ద సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో 2 సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతూ అర్జీలు రాసే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేద ప్రజలు వేలాది మంది నివసిస్తున్నారని, వారందరికీ నివేసిన స్థలాలు రెండు సెంట్లు కేటాయించి వాటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు విడుదల చేయాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు సెంట్ల ఇళ్ల స్థలాలను త్వరితగతిన కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగరంలోని అన్ని డివిజన్‌లలో ఉన్న అర్హులైన పేద ప్రజలందరూ ఇళ్ల స్థలాల కోసం అర్జీలు రాయించుకోవాలని వారి కోసం సీపీఐ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మేడా హనుమంతురావు, ఆకిటి అరుణ్ కుమార్, బండారపు యశ్వంత్(శశి), జంగాల చైతన్య, నాగరాజు, వెంకటరత్నం, ప్రదీప్, అజయ్, వెంకట్, భాస్కర్, ప్రతాప్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

20న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని

రెవెన్యూ కార్యాలయం వద్ద అర్జీలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలకు మూడు సెంట్లు స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇస్తానని గతంలో చంద్రబాబు హామీ ఇచ్చారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేదీన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కావాలని రెవెన్యూ కార్యాలయం వద్ద అర్జీలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు తన్నీరు ప్రభుదాసు, సీపీఐ ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, పార్టీ నాయకులు చలం, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమెరికాలో ఇంటర్న్‌షిప్‌కు విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ అడ్వాన్స్ ఫార్మసీ హాస్పిటల్స్‌లలో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా-డీకు చెందిన 6వ సంవత్సరం విద్యార్థులు ఎన్‌కే దెహనాజ్, ముషీర అనే ఇద్దరు విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ హాస్పిటల్స్‌లలో 4 వారాల అడ్వాన్స్ ఫార్మసీ ప్రాక్టీస్ ఎక్స్‌పెరిమెంటల్ ట్రైనింగ్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని తెలియజేసారు. అంతేకాకుండా ఈ ఇద్దరు విద్యార్థులు వచ్చే మార్చి 21 నుంచి 24వరకు టెన్నెస్సెలోని నాష్‌విల్లేలో అమెరికన్ ఫార్మాసిస్ట్స్ అసోసియేషన్ అన్యుల్ కన్వెన్షన్, ఏప్రిల్ 4వ తేదీ నుంచి ఓహియోలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లేలో జరగనున్న ఫార్మా-డీ సింపోసిజమ్ ఫర్ స్కాలర్‌షిప్ అండ్ క్రియేటీవిటీ కాన్ఫరెన్స్‌లో రెండు రీసెర్చ్ పేపర్లు ప్రచురించడానికి వీరికి అనుమతి లభించిందని వెల్లడించారు. అమెరికాలో ఇంటర్న్‌షిప్‌తో పాటు రీసెర్చ్ పేపర్లు ప్రజెంట్ చేయడానికి ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు అభినందించారు.

ఆలపాటిని కలిసిన రిటైర్డ్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజాను రిటైర్డ్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జెల్ది విజయ్ పాల్, ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పార్థసారథి, నాయకులు భానుమూర్తి, వీరాస్వామి, వసంతరావు తదితరులు ఉన్నారు.

విలీన గ్రామాలపై నేటి నుంచి గ్రామసభలు : ఎంపీడీవో

విశాలాంధ్ర-పొన్నూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాలు పొన్నూరు మున్సిపాలిటీలోకి విలీనం చేయుటకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల 12 నుండి 18 వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పొన్నూరు ఎంపీడీవో జి చంద్రశేఖర రావు మంగళవారం మీడియాకు తెలిపారు. 12న ఆలూరు, 13న చింతలపూడి, వడ్డీముక్కల, పెదయిటికంపాడు, 15న కట్టింపూడి, 18న కసుకర్రులో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు.

డాక్టర్ స్వర్ణలతాదేవికి సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: డాక్టర్ స్వర్ణలత దేవికి ఆదర్శ మహిళ అవార్డు ఇవ్వటం దళితులందరినీ గౌరవించినట్లే అవుతుందని జాషువా కల్చరల్ సెంటర్ కార్యదర్శి, ప్రజాగాయకుడు రమణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు డాక్టర్ స్వర్ణలత దేవి కి ఆదర్శ మహిళ అవార్డ్ అందుకున్న సందర్భంగా స్థానిక కార్ప్ కళాశాలలోని సమావేశ మందిరంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ్ సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నీలాంబరం మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం వెడ్స్ సంస్థ ద్వారా చేసిన కృషికి దక్కిన గౌరవమే నేటి ఈ పురస్కారమని అన్నారు. కార్ప్ కళాశాల కరస్పాండెంట్ సత్యవాణి మాట్లాడుతూ నేటి యువత స్వర్ణలతాదేవిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్ప్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ మాట్లాడుతూ స్వర్ణలతాదేవి మహిళలు అన్ని రంగాలలో రాణించేలా కృషి చేశారని కొనియాడారు. అనంతరం స్వర్ణలతా దేవిని సన్మానించారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వర్క్ షాప్‌ను జయప్రదం చేయండి: ఈశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి: వ్యవసాయ కార్మిక సంఘం వర్క్ షాప్ ఈనెల 16, 17 తేదీలలో గుంటూరు మల్లయ్య లింగం భవన్ లోని బి ఎస్ కే హాల్లో జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ కార్మిక కుటుంబాలు సంవత్సరం పొడుగునా అరకొరగా పనులు చేస్తూ చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాలలో గ్రామాలకు గ్రామాలు ఖాళీ చేసి ఇతర జిల్లాలకు వలస పోతున్నారని ఆయన చెప్పారు. బతుకుతెరువు కోసం ముక్కుపచ్చలారని పసిపిల్లలను ఎత్తుకొని వెళుతూ ప్రయాణాలలో మార్గం మధ్యలో ప్రమాదాలకు గురైన ఘటనలు లేకపోలేదని అన్నారు. ఈ సమస్యలున్నటికీ కారణం వ్యవసాయ కార్మికులకు వారి సొంత గ్రామాలలో ఉపాధి పనులు ప్రారంభించక పోవడమేనని అన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వారి సొంత గ్రామాలలో ఉపాధి కల్పించి వలసలను నివారించాలని డిమాండ్ చేశారు. అలాగే 16, 17 తేదీల్లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని ఈశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కార్యదర్శి నూతక్కి శ్రీనివాసరావు, కంభంపాటి దేవుని దయ, పంతగాని మరియదాసు, ఉయ్యాల సత్యనారాయణ, గోహార్ జానీ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని మహిళ ఆందోళన

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా, విక్రాంత్ పబ్లిషర్స్ అధినేత గొర్తి శ్రీనివాస చక్రవర్తిలపై ఆరోపణలు కేవలం అపార్థం చేసుకోవటం వలనే చేశానని వాంబేకాలనీకి చెందిన గృహిణి మేకల సుభాషిని వివరణ ఇచ్చారు. వాంబే కాలనీ హెచ్ బ్లాకు వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మేకల సుభాషిని మాట్లాడుతూ కొన్ని ఏళ్ళుగా నా భర్తతో, అత్తమామలతో గొడవలు జరుగుతున్నాయని కుటుంబ సభ్యుల మధ్య ఆస్తుల వ్యవహారంలో వివాదాలు జరిగాయన్నారు. తనకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్‌ను, ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి విన్నవించుకున్న ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది పెద్దమనుషుల సూచనలు సలహాలు మేరకు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావును కలిసి తన సమస్యను విన్నవించుకోగా విక్రాంత్ పబ్లిషర్స్ అధినేత గొర్తి శ్రీనివాస చక్రవర్తి వద్దకు వెళ్ళమని ఎమ్మెల్యే బోండా ఉమా సలహా ఇచ్చారన్నారు. విక్రాంత్ పబ్లిషర్స్ అధినేత చక్రవర్తి తన కుటుంబ సభ్యులతో, భర్త కుటుంబ సభ్యులతో పలుమార్లు చర్చించి రాజీ చేసేందుకు ప్రయత్నం చేశారన్నారు తన భర్త, అత్తమామలు, గొర్తి శ్రీనివాస చక్రవర్తి పేరును పదే పదే వాడి మాకేం భయంలేదు మా వెనక గొర్తి చక్రవర్తి ఉన్నాడు అని చెప్పడంతో వారిని తప్పుగా అర్థం చేసుకొని తాను ఆత్మహత్య చేసుకునే సమయంలో తీసిన సెల్ఫీ వీడియోలో గొర్తి చక్రవర్తి, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ పేర్లను ప్రస్తావించడం జరిగిందని స్పష్టం చేశారు.తన కుటుంబ తగాదాలు ఆస్తి విషయంలో జరుగుతున్న వివాదాలలో ఎమ్మెల్యే బోండా ఉమా, శ్రీనివాస చక్రవర్తికి ఏ విధమైన సంబంధం లేదని తెలియజేశారు. ఎమ్మెల్యే బోండా ఉమా శ్రీనివాస చక్రవర్తి నాకు న్యాయం చేయాలని శతవిధాల ప్రయత్నం చేశారని వారిపై నాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. నా భర్త అత్తమామలపై పోలీసులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని పిల్లలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బోండా ఉమాతో కలిసి మరొకసారి అవకాశం కల్పించాలని ఆమె కోరారు.

ముగిసిన రాజ్యపురస్కార్ స్కౌట్ శిబిరం

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక పటమట కెబిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాలోని స్కౌట్లు విద్యార్థులకు రాష్ట్రస్థాయి రాజ్యపురస్కార్ పరీక్షా శిబిరం ఐదురోజులపాటు నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రవేశ్, ప్రథమసోపాన్, ద్వితీయసోపాన్, తృతీయసోపాన్, రాజ్యపురస్కార్ పరీక్షలు నిర్వహించారు. డి ఎ వి పబ్లిక్ స్కూల్ ఇబ్రహీంపట్నం, జిల్లాపరిషత్ హైస్కూల్ గుంటుపల్లి, నేతాజీ హైస్కూల్ భవానిపురం పాఠశాల స్కౌట్లు పాల్గొన్నారు. కాగా ఈ శిబిరాన్ని మంగళవారం జిల్లా డి ఇ ఓ యు వి సుబ్బారావు సందర్శించి స్కౌట్లు ప్రదర్శించిన ప్రథమ చికిత్స, పయనీరింగ్, మ్యాపింగ్, ఎస్టిమేషన్ నైపుణ్యాలను ప్రశంసించారు. దారం ప్రసాద్ నాయకత్వం వహించిన ఈ క్యాంపుకు కెపి ఆర్ బి శర్మ, డి యోగేశ్వరరావు, యల్ రత్నకుమార్ సహాయకులు గా వ్యవహరించారు. జిల్లా సెక్రటరీ పి మురళి శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పాఠశాల, విశ్వభారతి స్కౌట్లు గైడులు సందర్శించారు.

నష్ట పోయిన ఉపాధ్యాయులకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ కారణాల వల్ల అడ్మిషన్ల సంఖ్య తగ్గడంతో హేతు బద్ధీకరణ జరిగి ఉపాధ్యాయులు తరచూ స్థాన చలనం చేయాల్సి వస్తున్నందున బదిలీల్లో అటువంటి వారికి నష్టం జరగకుండా సంబంధిత పాయింట్లు కలిపే విధంగా చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరారు. పదవీ విరమణ కాలం మూడేళ్లు మాత్రమే ఉన్న వారికి, అంధ ఉపాధ్యాయులకు తప్పనిసరి బదిలీల నుండి మినహాయింపు ఇవ్వాలని, సీనియారిటీ లిస్టులోని తప్పులను సరిచేసి నిబంధనల ప్రకారం సక్రమమైన సీనియార్టీ లిస్టులు జిల్లా స్థాయిలో వెల్లడించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేల క్రీడలకు పకడ్బందీ ఏర్పాట్లు

-శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

- ఐజీఎంసీ, దండమూడి స్టేడియాలు పరిశీలన

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్: ఈనెల 18, 19, 20వ తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహించనున్న క్రీడలకు సంబంధించి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, క్రీడాశాఖామంత్రి ఎమ్.రాంప్రసాద్‌రెడ్డి సూచనల మేరకు శాప్ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం, దండమూడి ఇండోర్ స్టేడియాలను మంగళవారం ఆయన పరిశీలించారు. తొలుత ఐజీఎంసీ స్టేడియంలోని బ్యాడ్మింటన్, సాఫ్ట్ టెన్నిస్, వాలీబాల్, క్రికెట్ ప్రాంగణాలను ఆయన పరిశీలించారు. ప్రజాప్రతినిధులకు ఇబ్బందులు కలగకుండా చేయాల్సిన ఏర్పాట్లపై శాప్ ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం దండమూడి ఇండోర్ స్టేడియంలోని టేబుల్ టెన్నిస్, షటిల్, పలు ఇండోర్ కోర్టులను పరిశీలించారు. అనంతరం శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ క్రీడల నిర్వహణ విషయంలో స్పీకర్, క్రీడాశాఖమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించి పలు సూచనలిచ్చారన్నారు. వారి సూచనలకు అనుగుణంగా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించామన్నారు. పోటీల్లో పాల్గొనేవారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, లైటింగ్, టాయిలెట్లు, పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, దానికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ముఖ్యంగా వీక్షకులకు, న్యాయనిర్ణేతలకు ప్రత్యేక గ్యాలరీలు, స్టేజీలు ఏర్పాటు చేయాలన్నారు. క్రీడల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. క్రీడల ఏర్పాట్లను వేగవంతం చేయాలని, ప్రజాప్రతినిధులకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని శాప్ సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో శాప్ ఏ.ఓ ఆర్.వెంకటరమణ నాయక్, ఎన్టీఆర్ జిల్లా డీఎస్డీఓ అజీజ్, వీఎంసీ అమృత్ పథకం జేడీ డి.లత, శాప్ కోచ్‌లు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

చెమట, వేడితో జుట్టు రాలేసమస్యకు పరిష్కారంగా ఆయుర్వేద హెయిర్ ఆయిల్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : చెమట, వేడి వలన జుట్టు రాలేసమస్యకు పరిష్కారంగా ఆయుర్వేద హెయిర్ ఆయిల్ నిలుస్తుందని చీఫ్ ఆర్ అండ్ డి ఆఫీసర్ డాక్టర్ శిల్పనోరా తెలిపారు. శతాబ్దాలుగాప్రభావవంతంగా నిరూపించబడిన నివారణల సంపదను ఆయుర్వేదం అందిస్తుందన్నారు. మారికో,ఆయుర్వేదంలోని ప్రాచీన శాస్త్రీయంగా సమర్థితమైన నూనె తయారీ ప్రక్రియ అందుబాటులో ఉందన్నారు. ఇది ప్రత్యేకంగాజుట్టు రాలడాన్ని తగ్గించడంలో ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలోకీలక పాత్ర పోషిస్తుందన్నారు. భృంగరాజ్,ఆమ్లా, బ్రాహ్మి, వేప వంటి 25 ఆయుర్వేద మూలికల సమృద్ధమైన మిశ్రమాన్ని, కొబ్బరి ఆధారితజుట్టు నూనెతో కలిపి, తీవ్రమైన పోషణను అందించేలా రూపొందించబడిందన్నారు. ఈ శక్తివంతమైన పదార్థాలుజుట్టు మూలాలను బలపరిచి, రక్త ప్రసరణను మెరుగుపరిచి, విచ్ఛిన్నతను తగ్గించి, సహజంగాజుట్టు మందాన్ని పెంచడంలో సహాయపడతాయన్నారు. ఈ పద్ధతి మూలికల యొక్క ముఖ్యమైన పోషకాలను సంరక్షిస్తుంది,వేసవి-ప్రేరిత జుట్టు రాలడాన్ని పరిష్కరించడంలో నూనెను మరింత ప్రభావవంతంగా చేస్తుందన్నారు.డాక్టర్ వోరా తైలా పాక విధి సాంకేతికతతో రూపొందించిన పారాచూట్ అడ్వాన్స్డ్ ఆయుర్వేద కొబ్బరి నూనెను సిఫార్సు చేస్తారన్నారు. ఈ నూనెకొబ్బరి ఆధారిత జుట్టు నూనెను 25 శక్తివంతమైన ఆయుర్వేద మూలికలతో మిళితం చేస్తుందన్నారు. ఇది 30 రోజుల్లో జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందని, 90 రోజుల్లో పెరుగుదలను ప్రేరేపిస్తుందన్నారు.

వినూత్న పెయింట్ స్టూడియోను ప్రారంభించిన బిర్లా ఓపస్ పెయింట్స్

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): ఆదిత్య బిర్లా గ్రూప్‌లోని గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్ తన మొట్టమొదటి బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియోను ఆవిష్కరించింది. వినియోగదారులు రంగులను ఎలా అన్వేషించాలి.. ఎంచుకోవాలో పునర్నిర్వచించే పరిశ్రమలో మొట్టమొదటి అనుభవ కేంద్రంగా దీన్ని తీర్చిదిద్దారు. ఈ మైలురాయి ఆవిష్కరణ, ప్రీమియం ఆఫర్‌లు, నిజంగా లీనమయ్యే వినియోగదారుని అనుభవం ద్వారా పెయింట్, అలంకరణ పరిశ్రమను మార్చేందుకు బ్రాండ్ నిబద్ధతను సూచిస్తుంది. గురుగ్రామ్‌లో ప్రారంభమైన ఈ కేంద్రం, వినియోగదారుల కోసం ప్రత్యేకమైన ఎంపికల ఎంపికతో 170కి పైగా ఉత్పత్తులను కలిగి ఉంది. రాబోయే నెలల్లో న్యూఢిల్లీ, ముంబయి, నవీ ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, లక్నో, జైపూర్, అహ్మదాబాద్, సూరత్‌లలో అదనపు అనుభవ కేంద్రాలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోందని బిర్లా ఓపస్ పెయింట్స్ సీఈఓ రక్షిత్ హర్గవే పేర్కొన్నారు.

స్టెల్లా కళాశాల బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : స్టెల్లా కళాశాలలోని బయో టెక్నాలజీ విభాగం. ఆధ్వర్యంలో లో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ జసింత క్వదరస్ తెలిపారు. లైఫ్ సైన్సెస్ విభాగాలలో నూతన పరిశోధనలు సంకేత ఆవిష్కరణలు కొనసాగించ గలిగె భవిష్యత్తుకు ఏ విధంగా ఉపయోగపడ తాయి అనే అంశం పై11,12 తేదీలలో ఈ రెండు రోజుల సదస్సు లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిష్ణా తులైన మేధావి వర్గం పలు పరిశోధనలు సాంకేతిక మార్పులు ఆవిష్కరణల పై పలు కళాశాలలు యూనివర్సిటీ ప్రొఫెసర్లు పత్ర సమర్పణ చేస్తారనితెలిపారు. ముఖ్య అతిథి యం.స్ రెడ్డి ఫౌండర్, చైర్మన్ ఆసియన్ పి, జి పిఆర్ సొసైటీ ,ఎంటర్ప్రె న్యూర్, యూఎస్ఏ మాట్లాడుతూ భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండాలని,ప్రపంచ దేశాల తో పాటు పురోభివృద్ధి సాధించాలంటే నూతన ఆవి ష్కరణలుజరగాలని తెలిపారు. గౌరవ అతిథిగా డాక్టర్ ఫాదర్ జోజీ రెడ్డి డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ లయో ల కళాశాల (, కడప)మాట్లాడుతూ విద్యార్థినులు నైపుణ్యాలు తప్పనిసరి గా కలిగి వుండాలని వుద్యోగ ఉపది అవకాశాలు శాస్త్రసాంకేతిక రంగం లో మెండుగా వున్నాయని తెలిపారు. కరస్పాండెంట్ డాక్టర్ సిస్టర్ లిన క్వడ్రా స్ మరియు డాక్టర్ రేఖ దేవి,హేమ శ్రీ,, డాక్టర్ గంగా రాజు,డాక్టర్ పొన్ని , సూఫియ పాల్గొన్నారు.

వైజాగ్‌ను ప్రకాశవంతంగా మార్చిన బ్లెండర్స్ ప్రైడ్‌ఫ్యాషన్ టూర్

విశాలాంధ్ర- గుంటూరు: ఫ్యాషన్, టెక్నాలజీ, వినోదాన్ని మిళితం చేసి వైజాగ్‌లో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వైభవోపేతంగా జరిగింది. ఈ సాయంత్రం ఫ్యాషన్ యొక్క భవిష్యత్తు కు జీవం పోస్తూ తమన్నా భాటియా షోస్టాపర్‌గా రన్‌వే పై నడవగా అక్షత్ బన్సల్ యొక్క బ్లోనీ మనసులను దోచుకుంది. అద్భుతమైన ఆవిష్కరణలు ఆవిష్కృతమవుతున్నప్పుడు రిత్విజ్ యొక్క ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ఉత్సాహాన్ని తారా స్థాయికి చేర్చింది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో నిర్వహించిన బ్లెండర్స్ ప్రైడ్‌ఫ్యాషన్ టూర్ ఒక అద్భుతమైన ప్రదర్శనగా నిలిచింది. అక్షత్ బన్సల్ యొక్క కలెక్షన్ ఏఐ జనరేటెడ్‌విజువల్స్, 3డి-మోడల్డ్ ఎలిమెంట్స్, అత్యాధునిక వస్త్రాలతో రన్‌వేను విప్లవాత్మకంగా మార్చింది. తమన్నా భాటియా యొక్క షోస్టాపింగ్ వాక్ రన్‌వేను సజీవంగా మార్చింది. చెఫ్ మొహమ్మద్ ఆషిక్ యొక్క ఆహ్లాదకరమైన వంటకాలు, రిత్విజ్ యొక్క హై-ఎనర్జీ బీట్‌లు శైలి, ఆవిష్కరణ, లయతో కూడిన మంత్రముగ్ధమైన సాయంత్రాన్ని సంపూర్ణం చేశాయి.